RNI No Tel / 2012 /4241

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..

# హైదరాబాద్ ఎస్టేట్

తెలుగు దిన పత్రిక

THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

hyderabadestate.co.in




సంపుటి -13 సంచిక - 427 | 19 ఆదివారం జూలై 2026 | ఎడిటర్: బట్టు లక్ష్మీ నారాయణ | పేజీలు - 6 వెల రూ 5 /--

## రాష్ట్రంలో గుడిసెలు లేకుండా చేస్తాం


### : కోమటిరెడ్డి వెంకటరెడ్డి



తెలంగాణ రాష్ట్రంలో గుడిసెలు అనేవే లేకుండా చేస్తామని, అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి సొంత పక్కా ఇల్లు అందిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగుతోందని ఆయన కొనియాడారు. వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గంలో రూ.184.15 కోట్ల భారీ వ్యయంతో చేపట్టనున్న రోడ్ల అభివృద్ధి పనులకు మంత్రులు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పరిగి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించిన అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రులు కీలక వివరాలను వెల్లడించారు.రాష్ట్రవ్యాప్తంగా ఇళు లేని పేద ప్రజలు సొంతంగా పక్కా ఇంటిని నిర్మించుకునేందుకు ప్రభుత్వం రూ.5 లక్షల ఆర్థిక సహాయాన్ని అందిస్తోందని కోమటిరెడ్డి తెలిపారు. త్వరలోనే అర్హులైన మిగతా వారందరికీ ఇళ్లు ఇచ్చేందుకు రెండో విడత కార్యక్రమాన్ని కూడా ప్రారంభిస్తామన్నారు. వికారాబాద్ జిల్లాలో రోడ్ల నెట్‌వర్క్ బలోపేతం కోసం రూ.900 కోట్ల నిధులు మంజూరు చేయించామని, అందులో నుంచే పరిగి నియోజకవర్గానికి రూ.184.15 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. రవాణా వ్యవస్థ మెరుగైతేనే పరిశ్రమలు వచ్చి స్థానిక యువతకు ఉపాధి పెరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు పనులను వేగవంతం చేసి తీరుతామని మాట ఇచ్చిన మంత్రి కోమటిరెడ్డి... నిరుపేదలకు కొత్త రేషన్ కార్డులతో పాటు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని గుర్తుచేశారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500లకే గ్యాస్ సిలిండర్ వంటి సంక్షేమ పథకాలను విజయవంతంగా కొనసాగిస్తున్నామని వివరించారు.

## నన్ను అడ్డుకుంటే ఆమరణ దీక్షకు దిగుతా

### : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్




బీఆర్ఎస్ చేపట్టిన 'యువ సంగ్రామ సదస్సు' తీవ్ర ఉత్కంఠ రేపుతోంది. సరూర్ నగర్ స్టేడియంలో మరికాసేపట్లో ప్రారంభం కానున్న ఈ సదస్సుపై ప్రభుత్వం తొలుత ఆంక్షలు విధించింది. దీంతో, బీఆర్ఎస్ ఏకంగా హైకోర్టు మెట్లెక్కివ ంరీ న్యాయబద్ధంగా అనుమతి తెచ్చుకుంది. అయితే సభ ప్రారంభానికి ముందే పోలీసులు చర్యలు చేపట్టారు. మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డితో పాటు బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌లను పోలీసులు వారి ఇళ్లలోనే హౌస్ అరెస్టు చేశారు.ఈ నిర్బంధంపై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ తన నివాసం నుండి ఒక వీడియో సందేశాన్ని విడుదల చేశారు. ఇవాళ ఉదయాన్నే పోలీసులు తనను అరెస్టు చేయడానికి ఇంటికి వచ్చారని ఆయన మండిపడ్డారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరవుతున్న యువ సంగ్రామ సదస్సుకు తాను వెళ్లాల్సి ఉందని, దానికి హైకోర్టు అనుమతి కూడా ఉందని చెప్పినా పోలీసులు వినలేదన్నారు. తమకు పైనుంచి ఆదేశాలు ఉన్నాయని, మిమ్మల్ని ఎక్కడికీ పోనివ్వద్దని పోలీసులు చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయస్థానం పర్మిషన్ ఇచ్చినా కూడా అంబేద్కర్ రాసిన రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను కాలరాస్తున్నారని ధ్వజమెత్తారు.రాష్ట్రంలో కొనసాగుతున్న ఈ నిర్బంధకాండ నాడు ఇందిరా గాంధీ విధించిన ఎమర్జెన్సీ రోజులను తలపిస్తోందని ప్రవీణ్ కుమార్ దుయ్యబట్టారు. ఒకవైపు ఇలాంటి అరాచకాలకు పాల్పడుతూనే, మరోవైపు సిగ్గు లేకుండా ప్రజా పాలన అని చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన వద్దే హోంశాఖను పెట్టుకుని, మొదటి నుంచీ బీఆర్ఎస్ సభలకు ఆటంకాలు సృష్టిస్తూనే ఉన్నారని ఆరోపించారు. ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినా, ఎలాంటి కుట్రలు చేసినా తాను పోలీసుల ఆంక్షలు దాటుకుని సదస్సుకు వెళ్లి తీరుతానని స్పష్టం చేశారు. ఒకవేళ తనను ఇంటి నుంచి కదలనివ్వకుండా బలవంతంగా అడ్డుకుంటే అక్కడికక్కడే ఆమరణ నిరాహార దీక్షకు దిగుతానని హెచ్చరించారు.

## 'ఇప్పటి వరకు ఒక లెక్క..

# ఇక నుంచి మరో లెక్క'..

### : సీఎం రేవంత్‌కు కేటీఆర్ సవాల్

- ఉద్యోగాలపై కాంగ్రెస్‌ను నిలదీసిన కేటీఆర్
- 70 వేల ఉద్యోగాలపై బహిరంగ సవాల్
- నోటిఫికేషన్లు కాదు.. లూటిఫికేషన్ జరుగుతోందని విమర్శ
- హామీలు నెరవేర్చకపోతే యువతే తీర్పు చెబుతుందన్న వ్యాఖ్య
- యువ సంగ్రామ సదస్సులో మాట్లాడిన కేటీఆర్



తెలంగాణలో ఉద్యోగాల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం యువతను మోసం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఎన్నికల హామీలు అమలు చేయకుండా ఉద్యోగ 'నోటిఫికేషన్ల' స్థానంలో 'లూటిఫికేషన్లు' చేస్తున్నారని విమర్శించారు. సరూర్‌నగర్‌లో నిర్వహించిన 'యువ సంగ్రామ' సదస్సులో మాట్లాడిన ఆయన.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. "రేవంత్ గుర్తు పెట్టుకో.. నీ క్లైమాక్స్ హిట్లర్ కంటే దారుణంగా ఉంటుంది" అని హెచ్చరించారు."ఇప్పటి వరకు ఒక లెక్క.. ఇక నుంచి మరో లెక్క. కాంగ్రెస్ ప్రభుత్వానికి యువతే తగిన గుణపాఠం చెబుతుంది. ప్రజలు, నిరుద్యోగ యువత ఈ అవమానాలను ఎప్పటికీ మర్చిపోరు" అని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టో ప్రపంచంలోనే అతిపెద్ద మోసమని ఆరోపించారు. ఎన్నికల సమయంలో మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని అశోక్‌నగర్‌లో ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని, కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను విస్మరించారని విమర్శించారు. కాంగ్రెస్ నేతలు ఉద్యోగాల క్యాలెండర్‌ను పక్కనపెట్టి జేబులు నింపుకోవడంపైనే దృష్టి పెట్టారని ఎద్దేవా చేశారు.ప్రభుత్వం చెబుతున్నట్లు 70 వేల ఉద్యోగాలు నిజంగానే ఇచ్చి ఉంటే.. అందుకు సంబంధించిన నోటిఫికేషన్లతో సహా నిరూపించాలని కేటీఆర్ సవాల్ విసిరారు. అలా నిరూపిస్తే తాను శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకొని రాహుల్ గాంధీకి జై కొడతానని ప్రకటించారు. ఈ సభ కాంగ్రెస్ చేసిన 'మహాద్రోహాన్ని' యువతకు గుర్తు చేసేందుకేనని అన్నారు.ఉద్యోగాలు అడిగిన యువతపై పోలీసులు దాడులు చేయడం దారుణమని కేటీఆర్ మండిపడ్డారు. యువత ఆకాంక్షలను అర్థం చేసుకోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అహంకారంతో వ్యవహరిస్తోందని విమర్శించారు.కేసీఆర్ హయాంలో జారీ చేసిన నోటిఫికేషన్లకే ఇప్పుడు నియామక పత్రాలు ఇచ్చి రేవంత్ రెడ్డి ప్రభుత్వం క్రెడిట్ తీసుకుంటోందని కేటీఆర్ ఆరోపించారు. ఒక మంత్రి ఒక మాట, మరో మంత్రి మరో మాట చెబుతూ ఉద్యోగాల విషయంలో ప్రజలను గందరగోళానికి గురిచేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో భూములు, ఇసుక లూటీ జరుగుతోందని, ప్రజలు హామీల గురించి ప్రశ్నిస్తే వారిని అవమానిస్తున్నారని విమర్శించారు.

## అహ్మదాబాద్ బాణసంచా యూనిట్‌లో భారీ పేలుడు.. 9 మంది మృతి



గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో శనివారం ఘోర అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. అక్రమంగా నిర్వహిస్తున్నట్లు భావిస్తున్న బాణసంచా తయారీ యూనిట్‌లో భారీ పేలుడు సంభవించి మంటలు చెలరేగడంతో 9 మంది మృతి చెందారు. పలువురు తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.వివరాల్లోకి వెళితే, రామోల్ ప్రాంతంలోని మెహమూద్‌పురాలో ఓ ఖాళీ స్థలంలో ఏర్పాటు చేసిన బాణసంచా తయారీ కేంద్రంలో శనివారం మధ్యాహ్నం ఈ దుర్ఘటన జరిగింది. పేలుడు జరిగిన వెంటనే 9 మందిని ఎల్.జి. ఆసుపత్రికి తరలించగా, వారిలో నలుగురు అప్పటికే మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. తీవ్ర గాయాలతో చేరిన ఐదుగురిలో చికిత్స పొందుతూ మరో నలుగురు ప్రాణాలు కోల్పోయారు. వీరిలో ముగ్గురు చిన్నారులు ఉన్నారు. 95 శాతం కాలిన గాయాలతో వీరు మరణించినట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. మరో ఆరుగురిని అసర్వా సివిల్ ఆసుపత్రికి తరలించగా, అక్కడ ఒకరు మరణించారు.పేలుడు శబ్దం వినిపించిన వెంటనే సమీపంలోని రాపిడ్ యాక్షన్ ఫోర్స్ (ఆర్ఏఎఫ్) సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు. అహ్మదాబాద్ మేయర్ హితేష్ బారోట్, ఇతర ఉన్నతాధికారులు ఘటనా స్థలాన్ని సందర్శించి సహాయక చర్యలను పర్యవేక్షించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు.ఈ ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ, గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు, గాయపడిన వారికి ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. పేలుడుకు గల కారణాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## కేసీఆర్ కుటుంబీకులు నిజాం రాజును మించిన

# ధనవంతులుగా మారారు

### : రేవంత్ రెడ్డి



కేసీఆర్ కుటుంబం వందలాది ఎకరాల్లో ఫామ్‌హౌస్‌లు నిర్మించుకుందని, వారు నిజాం రాజును మించిన ధనవంతులుగా ఎదిగారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. ప్రముఖ కవి, గాయకుడు, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిదాత అందెశ్రీ గౌరవార్థం ఘట్‌కేసర్‌లో నిర్మించనున్న 'అందెశ్రీ స్మృతివనం' పనులకు ముఖ్యమంత్రి శనివారం భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగిస్తూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు."దొరల గడీల ముందు తలవంచను" అని చాటిచెప్పిన ధైర్యశాలి అందెశ్రీ అని ముఖ్యమంత్రి కొనియాడారు. ప్రజల కవిగా, గాయకుడిగా అందెశ్రీ అందించిన సేవలను స్మరించుకుంటూ, ఆయనను తన 'ఆత్మబంధువు'గా అభివర్ణించారు. గత పాలకులు ఆయన వంటి గొప్ప కళాకారులను విస్మరించారని మండిపడ్డారు. ఇదే క్రమంలో, కల్వకుంట్ల కుటుంబంపై రేవంత్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు.గత ప్రభుత్వ హయాంలో నిరుద్యోగ యువతను పట్టించుకోకపోవడంతో వారు ఆత్మహత్యలకు పాల్పడ్డారని, ఏళ్ల తరబడి గ్రూప్-1 వంటి పరీక్షలు కూడా నిర్వహించలేదని రేవంత్ రెడ్డి ఆరోపించారు. అందుకు భిన్నంగా, తమ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే సుమారు 70 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందని, అభ్యర్థుల తల్లిదండ్రుల సమక్షంలోనే నియామక పత్రాలను అందజేస్తున్నామని తెలిపారు. తాను ముఖ్యమంత్రిగా ఉన్నంత కాలం బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వచ్చే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు.

ఫామ్‌హౌస్‌ల నిర్మాణం కోసం కేసీఆర్ కుటుంబం తెలంగాణ సంపదను దోచుకుందని, మళ్లీ ఎవరైనా అటువంటి ప్రయత్నం చేస్తే ఎదిరించడానికి అందెశ్రీ పాట రూపంలో పుడతాడని హెచ్చరించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అందెశ్రీని తీవ్రంగా నిర్లక్ష్యం చేసిందని దుయ్యబట్టారు. ప్రజాకవి గద్దర్‌ను సైతం ప్రజాభవన్ గేటు వద్ద ఎర్రటి ఎండలో నిలబెట్టి అవమానించారని మండిపడ్డారు. వారిద్దరిని అవమానించినప్పుడే దొరల పాలనకు చరమగీతం పాడాలని తెలంగాణ ప్రజలు నిర్ణయించుకున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## బల్కంపేట ఎల్లమ్మ కల్యాణానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

### : మాజీ మంత్రి తలసాని



ఈ నెల 21న నిర్వహించనున్న బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణం, 22న జరగనున్న రథోత్సవం సందర్భంగా అన్ని శాఖలు సమన్వయంతో పని చేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ శనివారం బల్కంపేట ఎల్లమ్మ ఆలయం వద్ద వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఏర్పాట్లపై చర్చించారు. ఈ వేడుకలకు మన రాష్ట్రం నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా లక్షలాది మంది భక్తులు తరలివస్తారని వెల్లడించారు. తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్, వైద్య సదుపాయాలు, ట్రాఫిక్ నియంత్రణ తదితర ఏర్పాట్లను చేపట్టాలని సూచించారు. ప్రజలు సంతోషంగా జరుపుకునే వేడుకకు ఆంక్షలు పెట్టి ఇబ్బందులు పెట్టొద్దని అధికారులకు స్పష్టం చేశారు.ఆలయ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా ప్రత్యేక అదనపు పారిశుద్ధ్య సిబ్బందిని నియమించాలని, నిరంతర పర్యవేక్షణ జరపాలని ఆదేశించారు. భక్తులు తోపులాటకు గురికాకుండా పటిష్టమైన బారికేడ్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రథోత్సవం సందర్భంగా ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.ఆలయ పరిసరాలలో ప్రత్యేక హెల్త్ క్యాంప్ లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడి కేసీఆర్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత బల్కంపేట ఎల్లమ్మ ఆలయాన్ని ఎంతో అభివృద్ధి చేశామని తెలిపారు. ఈ సమావేశంలో ఆలయ ఈవో వినోద్ రెడ్డి, డీసీ సుజాత, వాటర్ వర్క్స్ జీఎం సతీష్, ఎలక్ట్రికల్ డీఈ కిషోర్, ఆర్ అండ్ బి డీఈ మనోహర్, లా అండ్ ఆర్డర్ సీఐ శ్రీనివాస్ రెడ్డి, ట్రాఫిక్ సీఐ మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# గోషామహల్ నియోజకవర్గం నుండి యువ సంగ్రామ సభకు బయలుదేరిన బిఆర్ఎస్ శ్రేణులు






హైదరాబాద్, జూలై 18:
నిరుద్యోగుల సమస్యలను కాంగ్రెస్ సర్కార్ దృష్టికి తీసుకువచ్చేందుకు బి ఆర్,ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నేడు సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో చేపట్టిన "యువ సంగ్రామ సభకు" గోషామహల్ నియోజకవర్గం లోని జాంబాగ్ డివిజన్ నుండి, బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎం అనిల్ కుమార్ నేతృత్వంలో, గోషామహల్ నియోజవర్గం సభ్యత్వ నమోదు ఇంచార్జి, జి నరేందర్ గౌడ్, ఆశిష్ కుమార్ యాదవ్,నియోజవర్గం ఇన్చార్జి ఆర్, వి మహేందర్ కుమార్, ఆదేశాల మేరకు అబిడ్స్ రామకృష్ణ థియేటర్ నుండి, పలు కార్లలో వందనాలు మంది, బి ఆర్ఎస్ కార్యకర్తలతో, జై కేసీఆర్ జై,, జై కేటీఆర్ అంటూ నినాదాలు చేస్తూ, తరలి వెళ్లారు, ఈ సందర్భంగా బి ఆర్ఎస్ నాయకులు ఏం అనిల్ కుమార్ మాట్లాడుతూ,,,, ఈ యువ సంగ్రామ సభలో బి ఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్లు, నిరుద్యోగ యువత సమస్యలు, ఉపాధి అవకాశాలు, ఉద్యోగ కల్పన, యువత భవిష్యత్తుకు సంబంధించిన అంశాల పైన, నిర్వహిస్తున్న ఈ ముఖ్య కార్యక్రమానికి, నగరవ వ్యాప్తంగా పెద్ద ఎత్తున టిఆర్ఎస్ కార్యకర్తలు యువత పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అనిల్ కుమార్ కోరారు,

ఈ కార్యక్రమంలో, బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు, విష్ణువర్ధన్, రాము, నరేందర్ యాదవ్, అంజన్ కుమార్, సాయిబాబా, సురేష్, గణేష్, నిఖిల్ కుమార్, పప్పా, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# ఆరుట్ల ప్రభుత్వ పాఠశాలలో మంత్రి సందడి.

## విద్యార్థులతో క్రికెట్ ఆడి స్ఫూర్తినిచ్చిన అజహరుద్దీన్






హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జులై 18:-
రంగారెడ్డి జిల్లా: ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, ఆరుట్ల గ్రామం లో, ప్రభుత్వ పాఠశాలలను రాష్ట్రంలోనే ఆదర్శ విద్యాసంస్థలుగా తీర్చిదిద్దడమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మహ్మద్ అజహరుద్దీన్ పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా మంచాల్ మండలం ఆరుట్లలోని తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను శనివారం సందర్శించిన మంత్రి, పాఠశాలలోని విద్యా, క్రీడా, మౌలిక వసతులను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మమేకమై క్రికెట్ ఆడి వారిలో ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చొరవతో ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ తరగతి గదులు, ఆధునిక ప్రయోగశాలలు, గ్రంథాలయాలు, విశాలమైన క్రీడా మైదానాలు వంటి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం విద్యార్థులకు లభిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. విజయం సాధించాలంటే క్రమశిక్షణ, పట్టుదల, అంకితభావం అవసరమని, ఉపాధ్యాయులను గౌరవిస్తూ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. బాలికలను గౌరవించే సంస్కారాన్ని అలవర్చుకోవాలని, ఓటమిని చూసి నిరుత్సాహపడకుండా నిరంతర సాధనతో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. అదనపు కలెక్టర్ డాక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ, విద్యాభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం పలు వినూత్న కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. ప్రీ-ప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు ఒకే క్యాంపస్‌లో నాణ్యమైన విద్య అందించేందుకు తెలంగాణ పబ్లిక్ స్కూల్ విధానాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో చదువుకుని ప్రతి రంగంలో రాణించి రాష్ట్రానికి గర్వకారణంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఆర్డీఓ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి నవీన్ కుమార్ రెడ్డి, తహశీల్దార్, సర్పంచ్ శోభారాణి, ప్రధానోపాధ్యాయులు గిరిధర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, అధికారులు పాల్గొన్నారు.

# వర్షాభావ పరిస్థితుల్లో మట్టి సంరక్షణతోనే పంటలకు రక్షణ

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జులై 18:-
రంగారెడ్డి జిల్లాలో వర్షాల అస్థిరత, మధ్య మధ్యలో ఏర్పడుతున్న పొడి పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు మట్టి సంరక్షణ చర్యలను తప్పనిసరిగా అమలు చేయాలని జిల్లా వ్యవసాయ శాఖ సూచించింది. నేలలో తేమను నిల్వ ఉంచడం, మట్టి కోతను నివారించడం, భూసారాన్ని కాపాడడం ద్వారా పంటలను రక్షించవచ్చని జిల్లా వ్యవసాయ అధికారి సుజాత తెలిపారు. పొలాలను అవసరానికి మించి దున్నకుండా కనిష్ట దున్నకం లేదా సున్నా దున్నకం పద్ధతులను అనుసరించాలని సూచించారు. పంట అవశేషాలు, గడ్డి, ఆకులతో మల్చింగ్ చేయడం ద్వారా నేలలో తేమ ఎక్కువకాలం నిల్వ ఉంటుందని పేర్కొన్నారు. కలుపు మొక్కలను తొలగించడం, అంతర పంటలు సాగు చేయడం, సరైన అంతరంతో విత్తనాలు వేయడం కూడా ప్రయోజనకరమని వివరించారు. వర్షపు నీటిని వృథా కాకుండా ఫీల్డ్ బండ్లు, కాంటూర్ బండింగ్, ఫామ్ పాండ్లు, చెక్‌డ్యామ్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు. వాలు భూముల్లో కాంటూర్ సాగు, జీవ బండ్లు, గడ్డి పట్టీలు ఏర్పాటు చేయడం ద్వారా మట్టి కోతను నివారించవచ్చన్నారు. భూసార పరిరక్షణ కోసం సేంద్రియ ఎరువులు, కంపోస్ట్, పచ్చిరొట్ట ఎరువులు వినియోగించడంతో పాటు మట్టి పరీక్షల ఆధారంగా మాత్రమే ఎరువులు వాడాలని సూచించారు. పంట మార్పిడి, జీవ ఎరువుల వినియోగం కూడా నేల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందని తెలిపారు. వర్షాభావ పరిస్థితులకు అనుగుణంగా తక్కువ నీటి అవసరమున్న పంటలను ఎంచుకోవడం, అంతరపంటలు సాగు చేయడం, రిడ్జ్ అండ్ ఫరో పద్ధతిని అనుసరించడం మంచిదని వ్యవసాయ శాఖ పేర్కొంది. రైతులు తమ ప్రాంత వ్యవసాయ విస్తరణ అధికారి (AEO) లేదా మండల వ్యవసాయ



అధికారి (MAO)ని సంప్రదించి స్థానిక పరిస్థితులకు అనుగుణమైన సాంకేతిక సలహాలు తీసుకుని సాగు చేపట్టాలని జిల్లా వ్యవసాయ అధికారి సుజాత సూచించారు.

# జూలై 20 మత్స్యకారుల ధర్నాను విజయవంతం చేయాలని పిలుపు




హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జులై 18:-
తెలంగాణ మత్స్యకారులుమత్స్య కార్మిక సంఘం (టీఎంకేఎంకేఎస్) ఆధ్వర్యంలో జూలై 20న నిర్వహించనున్న మత్స్యకారుల ధర్నాను విజయవంతం చేయాలని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోరెంకల నర్సింహా పిలుపునిచ్చారు. శనివారం వనస్థలిపురం రైతుబజార్ వద్ద ధర్నా పోస్టర్‌ను సీఐటీయూ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆలేటి ఎల్లయ్య, టీఎంకేఎంకేఎస్ జిల్లా సహాయ కార్యదర్శి తడబోయన కృష్ణమూర్తి, మార్కెట్ కమిటీ కోశాధికారి మెంగ సైదులు, ఉపాధ్యక్షురాలు సునీత, చెక్క కుమారి తదితరులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గోరెంకల నర్సింహా మాట్లాడుతూ, ఉచిత చేపలు, రొయ్య పిల్లల పంపిణీ పథకాన్ని కొనసాగిస్తూ వాటి కొనుగోలు కోసం ప్రతి మత్స్య సహకార సంఘం బ్యాంకు ఖాతాలో ప్రభుత్వం నేరుగా నిధులు జమ చేయాలని డిమాండ్ చేశారు. మరణించిన 986 మంది మత్స్యకారుల కుటుంబాలకు పెండింగ్‌లో ఉన్న బీమా, ఎక్స్‌గ్రేషియా సాయాన్ని తక్షణమే అందించాలని కోరారు. అలాగే మత్స్య మిత్ర మహిళా గ్రూపులను పునరుద్ధరించి, రాష్ట్రంలోని చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాలను అభివృద్ధి చేయాలని అన్నారు. వనస్థలిపురం రైతుబజార్ వద్ద వెయ్యి గజాల స్థలం కేటాయించి రూ.50 లక్షల వ్యయంతో ఆధునిక చేపల మార్కెట్ నిర్మించాలని, కొత్త మార్కెట్‌లో స్థానిక మత్స్యకారులకు ప్రాధాన్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ డిమాండ్ల సాధన కోసం జూలై 20న రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టరేట్ల ఎదుట చేపట్టనున్న ధర్నాల్లో మత్స్యకారులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఇబ్రహీంపట్నంయాచారంలో భారీ ఉచిత వైద్య శిబిరాలకు విశేష స్పందన




హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జులై 18:-
బీఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత బూడిద రామ్ రెడ్డి ఆధ్వర్యంలో, సాయి కీర్తన్ రెడ్డి లెగసి ట్రస్ట్ సహకారంతో శనివారం ఇబ్రహీంపట్నం భారత్ గార్డెన్‌తో పాటు యాచారం మండల కేంద్రంలో ఉచిత మెగా వైద్య శిబిరాలు నిర్వహించారు. "ఆరోగ్యమే ఆస్తి.. ఆరోగ్యమే ఆనందం" అనే సందేశంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరాల్లో సాధారణ వైద్య పరీక్షలతో పాటు న్యూరాలజీ, ఆర్థోపెడిక్, జనరల్ సర్జరీ, కంటి, మహిళలు, చిన్నారుల ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సలహాలు అందించారు.డాక్టర్ ఎం.ఎస్. రెడ్డి, డాక్టర్ వినయ్ రెడ్డి నేతృత్వంలోని వైద్య బృందాలు సేవలందించగా, సంగం బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో 98 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఇబ్రహీంపట్నంలో 580 మంది, యాచారంలో 420 మంది మొత్తం వెయ్యి మందికి పైగా వైద్య సేవలు పొందారు. ఈ కార్యక్రమంలో బూడిద రామ్ రెడ్డి, ఉప్పరగూడెం సర్పంచ్ వేణి నందకుమార్, తాళ్లపల్లి గూడా సర్పంచ్ శంకరయ్యతో పాటు బీఆర్ఆర్ ఫౌండేషన్ సభ్యులు నరసింహారెడ్డి, మనీష్ రెడ్డి, మంగ ఐలేష్, గొరిగె రమేష్, సద్దాం హుస్సేన్, చెరుకూరి రవీందర్, శేఖర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల సమస్య పరిష్కారానికి అధికారుల హామీ




హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జులై 18:-
ఆదిభట్ల సర్కిల్ పరిధిలోని తుర్కయంజాల్, తొర్రూర్ డివిజన్లలో పనిచేస్తున్న జీహెచ్ఎంసీకి చెందిన 71 మంది కాంట్రాక్ట్ పారిశుద్ధ్య కార్మికుల పెండింగ్ వేతనాల సమస్యపై అధికారులు సానుకూలంగా స్పందించారు. గత ఆరు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడంతో కార్మికులు జూలై 1 నుంచి పారిశుద్ధ్య విధులను బహిష్కరించి ఆందోళన చేపట్టిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో శంషాబాద్‌లో జోనల్ కమిషనర్ చంద్రకళ, ఆదిభట్ల సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సత్యనారాయణ రెడ్డితో కార్మిక సంఘం ప్రతినిధులు సమావేశమై సమస్యను వివరించారు. చర్చల అనంతరం కార్మికుల పెండింగ్ వేతనాలను వీలైనంత త్వరగా విడుదల చేయడానికి చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు. అలాగే ప్రజలకు ఇబ్బందులు కలగకుండా కార్మికులు శనివారం నుంచి యథావిధిగా విధుల్లో చేరాలని సూచించారు. సీఐటీయూ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఈ ఆందోళనకు మాజీ కౌన్సిలర్, తొర్రూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోషిక ఐలయ్య సంఘీభావం ప్రకటించారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లకు తాము అండగా ఉంటామని ఆయన పేర్కొన్నారు.ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు, జీహెచ్ఎంసీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి. కిషన్‌తో పాటు పలువురు కార్మికులు పాల్గొన్నారు. అధికారుల హామీతో సమస్య త్వరలోనే పరిష్కారమవుతుందనే ఆశాభావాన్ని కార్మికులు వ్యక్తం చేశారు.

# వెంకట్ రెడ్డి నేను ఒకే కుటుంబం కాదు.. రాజగోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఇరిగి అశోక్. మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు తనకు పదవులు అడుక్కోవడం తెలియదని. కొట్లాడడమే తెలుసు అని అన్నారు. రాజనామ చేసి ఉప ఎన్నికలకు వెళితే తన నియోజకవర్గానికి 100 మంది ఎమ్మెల్యేలు వచ్చారని చెప్పారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి నేను ఒకే కుటుంబం కాదు మేం సోదరులం అయినా మా కుటుంబాలు వేరు అని వ్యాఖ్యానించారు. మంత్రి పదవి విషయంలో వెంకట్ రెడ్డితో తనకు ఏం సంబంధం అని ప్రశ్నించారు. అధిష్టానం హామీ ఇచ్చిన వారికి మాత్రమే పదవులు వచ్చాయని తమకు మాత్రం రాలేదని అన్నారు. గతంలోనూ రాజగోపాల్ రెడ్డి మంత్రి పదవి దక్కకపోవడం పై పలుమార్లు అసంతృప్తి వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఎన్నికలకు ముందు పార్టీలోకి వస్తే తనకు మంత్రి పదవి ఇస్తానని ఆఫర్ చేశారని తెలిపారు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రం పదవి ఇవ్వడం లేదని రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఈ విషయంపై ఆయన ఢిల్లీ పెద్దలను సైతం సంప్రదించారు అయితే ఒకే కుటుంబంలో ఇద్దరికీ మంత్రి పదవులు ఇవ్వకూడదనే రాజగోపాల్ రెడ్డికి పదవి దక్కలేదని ఓ ప్రచారం ఉంది. ఈ నేర్పద్యంలో ఆయన తాజాగా చేసిన కామెంట్లు ఆసక్తికరంగా మారాయి.

# నిబంధనలు ఉల్లంఘిస్తున్న వాహనాలపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఇరిగి అశోక్
నిబంధనలు ఉల్లంఘిస్తున్న వాహనాలపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలు జారీ చేసింది ముఖ్యంగా ఓవర్ లోడ్ ఫిట్నెస్ లేని వాహనాలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని రవాణా శాఖ మంత్రి అధికారులను ఆదేశించారు. గతంలో చెక్ పోస్ట్ లను రద్దు చేసిన సమయంలోనే ఎన్ఫోర్స్మెంటును బలోపేతం చేస్తామని ఆయన గుర్తు చేశారు. అందువల్ల ప్రస్తుతం ఉన్న సిబ్బందిని సమర్థవంతంగా వినియోగించుకుంటూ తనిఖీలు ముమ్మరం చేయాలని సూచించారు. స్లీపర్ బస్సులు సైతం నిబంధనలు ఉల్లంఘిస్తున్నారని ఫిర్యాదులు వస్తున్న నేర్పద్యంలో ఇలాంటి ఉల్లంఘనలు ఏమాత్రం ఉపేక్షించవద్దని మంత్రి అధికారులకు స్పష్టం చేశారు

RNI No Tel / 2012 /4241
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
19 ఆదివారం జూలై 2026


## శివయ్యకు జలాభిషేకం చేసిన కొనలగూడెం ప్రజలు





హైదరాబాద్ స్టేట్ రంగారెడ్డి ప్రతినిధి కృష్ణ చారి జులై 18 రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం, కొలనుగూడ గ్రామంలో
వర్షాలు సమృద్ధిగా కురవాలని నీళ్ల బిందెలతో శివాలయంలో శివలింగాన్ని నీటితో మునిగేలా నిర్వహించిన కొలనుగూడ గ్రామ మహిళలుకొలను గూడ గ్రామ మహిళల ఆధ్వర్యంలో గ్రామంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులకు మంచి పంటలు పండాలని కోరుతూ కందుకూరు మండలం కొలనుగూడ గ్రామ మహిళలు సంప్రదాయబద్ధంగా నీళ్ల బిందెలతో శివలింగం మునిగేలా బిందెలతో నీరు పోసి శివయ్యను మనసు పూర్తిగా వర్షం పడేలా ప్రార్థించారు ప్రజలు మహిళలు ఆట నిర్వహించారు. గ్రామమంతా తిరుగుతూ భక్తిశ్రద్ధలతో ఈ ఆచారాన్ని నిర్వహించి, గ్రామానికి మంచి వర్షాలు కురవాలని ప్రార్థించారు.ప్రస్తుతం విత్తనాలు వేసే సమయం దాటిపోతున్నప్పటికీ ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే మంచి వర్షాలు కురిసి చెరువులు, కుంటలు నిండాలని, రైతుల కష్టాలు తొలగి వ్యవసాయం సాఫీగా సాగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని గ్రామ సంప్రదాయాలను కొనసాగిస్తూ శివయ్యను వర్షదేవుని ప్రార్థించారు.

## గాన కోకిల మరియు దక్షిణాది నైటింగేల్ శ్రీమతి జానకి అమ్మగారి సంస్మరణ సభలో "సంగీత విభావరి "





హైదరాబాద్ ఎస్టేట్ రంగారెడ్డి ప్రతినిధి కృష్ణ చారి జూలై 18 జూలై 18, శనివారం సాయంత్రం 6 గంటల నుండి బిటిఆర్ ఓల్డ్ క్లబ్ హౌస్ లాన్స్ లో జరుగును.సంగీత ప్రపంచంలో తనదైన ముద్ర వేసిన జానకి అమ్మగారు 15 సంవత్సరాల నుండి
మన బిటిఆర్ విల్లా 276 లో నివసిస్తున్న విషయం మనందరికీ తెలిసిందే.మనందరిని విషాదంలో ముంచి జూలై 11 న జానకి అమ్మగారు స్వర్గస్తులైనారు.వారిని స్మరించుకుంటూ వారు పాడిన పాటలనువారిని అమితంగా ఆరాధించే నంది అవార్డ్ గ్రహీతలు
మరియు"పాడుతా తీయగా " విన్నర్స్ నిత్య సంతోషి వాగ్దేవి శ్రీదేవి రేవతి తేజాంజలి వినోద్ బాబు డాక్టర్ బంటి ప్రముఖ సింగర్స్ అందరూ మన బిటిఆర్ కు వచ్చి మనందరినీ అలరించనున్నారు .కార్యక్రమ సమయంలో టి & స్నాక్స్ అందించబడును .మన బిటిఆర్ లో ఉన్న ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా కార్యక్రమానికి వచ్చి జానకి అమ్మగారికి శ్రద్ధాంజలి ఘటించాలని మనవి

## సర్ పొడిగింపును సద్వినియోగం చేసుకోవాలి

### – ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్,




వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 58, 59, 60 డివిజన్ల బీఆర్ఎస్ పార్టీ బీఎల్ఏలతో సమీక్షా సమావేశాన్ని శ్రీనగర్ కాలనీ పాపులర్ గార్డెన్స్ నందు శుక్రవారం రోజున నిర్వహించారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ... తెలంగాణ ఎన్నికల సంఘం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను ఆగస్టు 3వ తేదీ వరకు పొడగించిందని, ఆ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని బీఎల్ఏలకు సూచించారు. సర్ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నియమించిన బీఎల్ఏలు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా పని చేస్తున్నారని అన్నారు. పలువురు ఓటర్లు ఎన్యూమరేషన్ ఫామ్స్ పూర్తి చేయడంలో ఇబ్బందులు పడుతున్నారని వారికి సాయంగా గులాబీ శ్రేణులు పని చేయాలని కోరారు. ఓటర్ ఎన్యూమరేషన్ ఫామ్స్ తీసుకున్న ఓటర్లు సంబంధిత బీఎల్వోలకు వివరాలు పూర్తి చేసిన ఎన్యూమరేషన్ ఫామ్స్ తిరిగి ఇచ్చేలా బాధ్యత తీసుకోవాలని అన్నారు. రెండు చోట్ల ఓట్లు ఉన్నవారి, చనిపోయిన వారి ఓట్ల సమాచారాన్ని బీఎల్వోలకు అందించాలని సూచించారు. తప్పులు, అవకతకలు లేని ఓటర్ లిస్ట్ తయారీలో కీలకంగా మారే సర్ ప్రక్రియలో బాధ్యతాయుతంగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ సర్ ప్రక్రియలో భాగంగా ఓటర్లకు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని, డివిజన్ల వారీగా ఇప్పటికే పార్టీ తరపున హెల్ప్ లైన్ సెంటర్లను ఏర్పాటు చేసిన నాయకులను అభినందించారు. పార్టీ కార్యాలయం కేంద్రంగా సర్ హెల్ప్ లైన్ సెంటర్‌ను ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తు చేసి, ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎటువంటి ఇబ్బందులు, సమాచారం అవసరం ఉన్నా సమన్వయం చేసుకొని పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో 58, 59, 60 డివిజన్ల ఇన్‌చార్జ్‌లు, ముఖ్య నాయకులు, బీఎల్ఏలు తదితరులు పాల్గొన్నారు.

# గురు నానక్‌లో ఘనంగా 22వ స్నాతకోత్సవం..

## వేలాది విద్యార్థులకు పట్టాలు, ఉద్యోగాలు

### విద్యలో ప్రతిభ.. ఉద్యోగాల్లో విజయం.. గురు నానక్‌కు మరో ఘనత

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జులై 18:– రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం సమీపంలోని గురు నానక్ విద్యాసంస్థలో 22వ స్నాతకోత్సవం, ఉద్యోగ నియామక పత్రాల ప్రదానోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో 1,004 మంది విద్యార్థులు పట్టభద్రులుగా డిగ్రీ ధ్రువపత్రాలు అందుకుని జీవితంలో కీలక మైలురాయిని చేరుకున్నారు. ప్రతిభ కనబరిచిన డిగ్రీ, పీజీ విద్యార్థులకు మొత్తం 22 బంగారు, వెండి పతకాలను సంస్థ వ్యవస్థాపకులు దివంగత సర్దార్ తవిందర్ సింగ్ కోహ్లీ స్మారకార్థం ప్రదానం చేశారు. ఉద్యోగ నియామకాలలోనూ గురు నానక్ విద్యాసంస్థ విశేష ప్రతిభ కనబరిచింది. దేశ, విదేశాలకు చెందిన 205కు పైగా ప్రముఖ సంస్థల్లో 1,049 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించగా, వారికి నియామక పత్రాలు, ప్రశంసాపత్రాలను యాజమాన్యం అందజేసింది. పలువురు విద్యార్థులు అత్యధిక వార్షిక వేతనాలతో ఉద్యోగాలు పొందడం విశేషం. దీంతో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న




విద్యాసంస్థగా గురు నానక్ మరోసారి తన ప్రత్యేకతను చాటుకుంది.విద్యార్థుల్లో ఆధునిక సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించేందుకు పలు ప్రముఖ సంస్థలతో గురు నానక్ విద్యాసంస్థ అవగాహన ఒప్పందాలు కుదుర్చుకుంది. భవిష్యత్ పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా శిక్షణ అందించి విద్యార్థులను ఉద్యోగాలకు సిద్ధం చేయడమే లక్ష్యమని యాజమాన్యం వెల్లడించింది. ముఖ్య అతిథిగా హాజరైన మిశ్ర ధాతు నిగమ్ లిమిటెడ్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎస్.వి.ఎస్. నారాయణమూర్తి మాట్లాడుతూ,



సాంకేతిక పరిజ్ఞానంతో పాటు సృజనాత్మకత, నవకల్పన, నిరంతర అభ్యాసం విజయానికి కీలకమని సూచించారు. విద్యాసంస్థల వైస్ ఛైర్మన్ సర్దార్ గగన్‌దీప్ సింగ్ కోహ్లీ, వైస్ ఛాన్సలర్ డాక్టర్ హెచ్.ఎస్. సైనీ విద్యార్థులకు అభినందనలు తెలియజేస్తూ, నైతిక విలువలు, నాణ్యమైన విద్య, పరిశ్రమలకు అనుగుణమైన శిక్షణతో ప్రపంచ స్థాయి ప్రతిభావంతులను తీర్చిదిద్దడమే సంస్థ లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సరూర్నగర్ యువ సంగ్రామ సదస్సులో కాంగ్రెస్ ప్రభుత్వం పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఇరిగి అశోక్ .
తెలంగాణలో నోటిఫికేషన్ కాదు లూటీఫికేషన్ నడుస్తుందని జిత్తుల మారిన కాంగ్రెస్ యువతను మోసం చేసిందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ నేతలు జాబుల క్యాలెండర్ వదిలేసి జేబులో నింపుకుంటున్నారని దుయ్యబట్టారు. కొలువుల కుంభమేళా అని చెప్పి కుంభకోణాల కుంభమేళా చేపడుతున్నారని మండిపడ్డారు. ఇవాళ సరూర్నగర్ లో నిర్వహించిన బీఆర్ఎస్ యువ సంగ్రామ సదస్సులో మాట్లాడిన ఆయన.. కాంగ్రెస్ ఇచ్చిన హామీల్లో ఒక్కటైన నెరవేరిందా? అని ప్రశ్నించారు 70, వేల ఉద్యోగాలు ఇచ్చినట్ల నోటిఫికేషన్లతో సహా నిరూపిస్తే తాను శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకొని రాహుల్ గాంధీ జై కొడతానన్నారు. కాంగ్రెస్ పార్టీ చేసిన మహా ద్రోహాన్ని గుర్తు చేసుకోవడానికి ఈ సమావేశం అని జంక్ సైరన్ మోగించడానికి యంగ్ తరంగ్ ఇక్కడికి తరలివచ్చిందన్నారు.



## ఆల్ఫోర్స్ జూనియర్ కాలేజీలో ఘనంగా ఫ్రెషర్స్ పార్టీ

హైద్రాబాద్ ఎస్టేట్ న్యూస్ ప్రతినిధి భాస్కర్
హనుమకొండ మండలం ప్రతినిధి యబశ్రీఎ 18 2026
ఆల్ఫోర్స్ జూనియర్ కాలేజీలో నూతన విద్యార్థులకు స్వాగతం పలుకుతూ ఫ్రెషర్స్ పార్టీని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆల్ఫోర్స్ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ వ్యవస్థాపకులు, చైర్మన్ డా. వి. నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా చైర్మన్ నరేందర్ రెడ్డి నూతన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, విద్యార్థులు స్పష్టమైన లక్ష్యంతో క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర శ్రమతో చదివితే జీవితంలో అత్యున్నత విజయాలను సాధించగలరని తెలిపారు. సమయపాలన, విలువలతో కూడిన విద్య, ఆత్మవిశ్వాసం మరియు సానుకూల దృక్పథమే విజయానికి మూలమని విద్యార్థులకు మార్గదర్శనం చేశారు.విద్యార్థులు చదువుతో పాటు వ్యక్తిత్వ వికాసం, నైతిక విలువలు, సామాజిక బాధ్యతలను కూడా అలవర్చుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించగా, కళాశాల చైర్మన్ Dr.V.Narender Reddy వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో




కళాశాల ప్రిన్సిపల్స్,అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.


## కాలు తొలగించాల్సిన వృద్ధుడిని కాపాడిన అత్యాధునిక రక్తనాళాల శస్త్రచికిత్స....

హైద్రాబాద్ ఎస్టేట్ న్యూస్ ప్రతిని ధిహనుమకొండ మండలం july 18 2026

మధుమేహం ఉన్న వృద్ధుల్లో పాదంపై ఏర్పడే చిన్న గాయం కూడా నిర్లక్ష్యం చేస్తే ప్రాణాంతకంగా మారే ప్రమాదం ఉంది. ముఖ్యంగా కాలికి రక్తాన్ని సరఫరా చేసే ధమనుల్లో తీవ్ర అడ్డంకులు ఏర్పడితే,కాలి వేళ్లు కుళ్లిపోవడం (గ్యాంగ్రీన్),కాలు తొలగించాల్సిన పరిస్థితి, కొన్నిసార్లు ప్రాణాపాయం కూడా సంభవించవచ్చు.

హనుమకొండ లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ

సర్జన్ డాక్టర్ రంజిత్ కుమార్ మాట్లాడుతూ...ఇటువంటి క్రిటికల్ లింబ్ థ్రెటెనింగ్ ఇస్కీమియా వంటి ప్రమాదకర పరిస్థితుల్లో సకాలంలో రక్తప్రసరణను పునరుద్ధరించే ఆధునిక వాస్క్యులర్ శస్త్రచికిత్సలు అవయవాన్ని కాపాడడమే కాకుండా రోగి జీవన నాణ్యతను కూడా మెరుగుపరుస్తాయి.అటువంటి క్లిష్టమైన కేసులో, మలక్ పేట లోని యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వాస్క్యులర్ సర్జరీ నిపుణులు వరంగల్ జిల్లా వర్ధన్నపేటకు చెందిన 81 ఏళ్ల కుసుమ భద్రయ్య కాలును తొలగించాల్సిన పరిస్థితి నుంచి విజయవంతంగా కాపాడారు. కుడి కాలి మూడో వేలు గ్యాంగ్రీన్కు గురవడంతో ఆసుపత్రికి వచ్చిన ఆయనకు నిర్వహించిన పరీక్షల్లో కాలికి రక్తాన్ని సరఫరా చేసే ప్రధాన ధమనిలో తీవ్ర అడ్డంకి ఉన్నట్లు




వైద్యులు గుర్తించారు.
వైద్య పరీక్షల్లో ఆయనకు రైట్ ఫెమొరో– పాప్లిటియల్ ఆక్లూజివ్ డిసీజ్ తో కూడిన క్రిటికల్ లింబ్ థ్రెటెనింగ్ ఇస్కీమియా ఉన్నట్లు నిర్ధారణ అయింది. ఇప్పటికే టైప్–2 మధుమేహం, రక్తపోటు కూడా ఉండటంతో కాలు పూర్తిగా తొలగించాల్సిన ప్రమాదం ఉందని గుర్తించిన వైద్య బృందం అత్యవసరంగా అవయవాన్ని కాపాడే వాస్క్యులర్ బైపాస్ శస్త్రచికిత్స నిర్వహించాలని నిర్ణయించింది.
అత్యాధునిక వాస్క్యులర్ లింబ్–సాల్వేజ్ శస్త్రచికిత్స కన్సల్టెంట్ వాస్క్యులర్, ఎండోవాస్క్యులర్ సర్జన్ డా. రంజిత్ కుమార్ ఆనందసు ఆధ్వర్యంలో రోగికి రైట్ ఫెమొరో–పాప్లిటియల్ బైపాస్ శస్త్రచికిత్సతో పాటు గ్యాంగ్రీన్కు గురైన కుడి కాలి మూడో వేలిని తొలగించే శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించారు.మధుమేహం కారణంగా కాళ్లకు రక్త ప్రసరణ తగ్గి గ్యాంగ్రీను గురయ్యే రోగుల్లో సకాలంలో సరైన వాస్కులర్ చికిత్స అందిస్తూ పెద్ద ఎత్తున అవయవాలను కాపాడవచ్చునిఈ కేసు మరోసారి నిరూపించిందని యశోద సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి మలక్పేట యాజమాన్యం తెలిపింది. అత్యధిక వ్యాస్కర్ ఆపరేషన్ థియేటర్లు. ఆధునిక ఇమేజింగ్ సదుపాయాలు.అనుభవజ్ఞులైన వాస్క్యులర్ సర్జన్లు. కార్డియాలజిస్టులు. ఎండోక్రైనాలజిస్టులు.నెఫ్రాలిల జిస్టులతో. కూడిన సమన్వయ

వైద్య బృందం ద్వారా తెలంగాణలో అత్యంత క్లిష్టమైన రక్తనాళాల వ్యాధులకు కూడా సమర్థవంతమైన చికిత్స అందిస్తున్నామని ఆసుపత్రి డైరెక్టర్ గోరకంటి పవన్ యూనిట్ హెడ్ కె. శ్రీనివాస్ రెడ్డి అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదిరి తెలిపారు.

RNI No Tel / 2012 /4241
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
19 ఆదివారం జూలై 2026

# మొబైల్ ఫోన్లతో విద్యార్థుల సృజనాత్మకత మరియు ఆలోచనా శక్తి తగ్గిపోతాయి

## మొబైల్ ఫోన్ల వ్యసనం పిల్లలపై తీవ్ర ప్రభావాలను చూపుతుంది

### – బాగేశ్వర్ ధామ్ బాలాజీ ఆలయ ప్రధాన పూజారి, ఆధ్యాత్మిక నాయకుడు పూజ్య శ్రీ బాగేశ్వర్ సర్కార్

హైదరాబాద్, జూలై 18: మొబైల్ ఫోన్ల వ్యసనం పిల్లలపై తీవ్ర ప్రభావాలను చూపుతుందని, దీని ప్రభావంతో విద్యార్థుల సృజనాత్మకత మరియు ఆలోచనా శక్తి తగ్గిపోతాయని బాగేశ్వర్ ధామ్ బాలాజీ ఆలయ ప్రధాన పూజారి, ఆధ్యాత్మిక నాయకుడు పూజ్య శ్రీ బాగేశ్వర్ సర్కార్ తెలిపారు. హైదరాబాద్, గుండ్లపోచంపల్లి, డి.ఆర్.ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్ క్యాంపస్ లో శనివారం డి.ఆర్.ఎస్.ఐ.ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులతో ఆధ్యాత్మిక సమావేశం జరిగింది. డి.ఆర్.ఎస్.ఐ.ఎస్ డైరెక్టర్ గర్వ్ అగర్వాల్ స్వాగతపన్యాసం చేస్తూ విద్యార్థులలో శారీరక, మానసిక సమస్యలు మరియు ఒత్తిడిని తగ్గించడానికి విద్యార్థులతో ఆధ్యాత్మిక సమావేశం ఏర్పాటు చేశామన్నారు. సమకాలీన విద్యతో పాటు ఆధ్యాత్మికతను జోడించడం ద్వారా విద్యార్థులు ఒత్తిడిని అధిగమించి ఉన్నతమైన వ్యక్తిత్వాలను తీర్చిదిద్దుకోగలుగుతారని చెప్పారు. పూజ్య శ్రీ బాగేశ్వర్ సర్కార్ ముఖ్యఅతిథిగా పాల్గొని స్కూల్ ఆవరణలో జ్ఞాపక శిలా పలకాన్ని ఆవిష్కరించి, ప్రసంగిస్తూ విద్యార్థులతో ఆధ్యాత్మిక సమావేశాలు వారిలో నైతిక విలువలు, మానసిక ప్రశాంతత మరియు ఏకాగ్రతను పెంపొందించడానికి ఎంతో దోహదపడతాయని అన్నారు. మొబైల్ ఫోన్లు, ఇంస్టాగ్రామ్, పేస్ బుక్ లకు దూరంగాఉంటేనే ఏదైనా సాధించగలమని చెప్పారు. ప్రార్థన మరియు ధ్యానంతో ఒత్తిడి తగ్గి, చదువు, పరీక్షల భయం నుండి ఉపశమనం లభిస్తుందని తెలిపారు. రోజులో పిల్లలు మొబైల్ వాడే సమయాన్ని గంట లేదా రెండు గంటలకే తల్లితండ్రులు పరిమితం చేయాలనీ, వాటి బదులు పిల్లలకు పార్కులకు తీసుకెళ్లడం, మరియు పుస్తకాలు చదివే అలవాటును పెంపొందించాలని కోరారు. రామాయణం, మహాభారతం, మరియు స్వామి వివేకానంద వంటి మహనీయుల జీవితాల నుండి నీతి కథలను పిల్లలకు టీచర్లు చెప్పాలన్నారు. తల్లితండ్రలను, పెద్దలను గౌరవించడం, తోటి విద్యార్థులకు సహాయపడటం, ప్రకృతిని ప్రేమించడం వంటి సద్గుణాలను విద్యార్థులు అలవర్చుకోవాలన్నారు. ఆధ్యాత్మికతను కేవలం పూజలకు పరిమితం చేయకుండా, దైనందిన జీవితంలో దాని ఆచరణాత్మక ప్రాముఖ్యతను



అనుసరించాలని అలాగే అధ్యాపకులు విద్యార్థి జీవితంలో ఆధ్యాత్మికతను పెంపొందించడం ద్వారా భావితరాలకు ఉత్తమమైన నాయకులను, బాధ్యతాయుతమైన పౌరులను తయారు చేయవచ్చునని పూజ్య శ్రీ బాగేశ్వర్ సర్కార్ చెప్పారు. ఈ సమావేశంలో డి.ఆర్.ఎస్.ఐ.ఎస్ చైర్మన్ దయానంద్ అగర్వాల్, డైరెక్టర్లు సంజయ్ కుమార్ అగర్వాల్, అంజనీకుమార్ అగర్వాల్, ప్రిన్సిపాల్ ఐ. వేణు గోపాల్ తోపాటు వందలాదిమంది విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర భూముల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నిరాహార దీక్ష గోడుకొండ్ల ప్రవీణ్

హైదరాబాద్ స్టేట్ యాచారం ప్రతినిధి రామాచారి
జూలై 18

రంగారెడ్డి జిల్లా యాచారం మండలంరాష్ట్ర అధ్యక్షులు గోడుకొండ్ల ప్రవీణ్
మొండిగౌరెల్లి గ్రామం లో పారిశ్రామిక పార్క్ కోసం ప్రభుత్వ భూములు సర్వే నెంబర్లు 19,68,127,లలో మొత్తం విస్తీర్ణం 677-29 ఎకరాలు సర్వే చేయడం జరిగింది, సర్వేలో చాలా అవకతవకలు జరిగింది అనే సమాచారం ఉంది రైతులకు న్యాయం జరగడం కోసం రైతుల పక్షాన సోమవారం నాడు అనగా తేది 20-07=2026 నాడు ఉదయం 10-00 గంటలకు మొండిగౌరెల్లి లోని బస్టాండ్ దగ్గర డా, బి ఆర్ అంబెడ్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల ప్రక్కన నిరాహార దీక్ష చేయబోతున్నాను కావున నాకు యాచారం మండల కేంద్ర పరిధిలోని వివిధ గ్రామాలలో ఉన్న రైతులు ప్రజాప్రతినిధులు వివిధ పార్టీల నాయకులు యువజన సంఘాల నాయకులు ఈ దీక్ష కు మద్దతుగా ఉండాలని కోరుకుంటున్నాను...
మొండిగౌరెల్లి గ్రామంలో రైతుల పక్షాన కాకుండా రాజకీయ నాయకుల మరియు భూ కబ్జాదారుల, దోపిడిదారుల పక్షాన సర్వే చేసిన రెవిన్యూ అధికారులకూూా

ఈ దీక్ష యొక్క డిమాండ్స్

1. నూతన మార్కెట్ విలువ ప్రకారంగా నష్టపరిహారం చెల్లించాలి

2. రైతు కు రికార్డు పరంగా ఎంత భూమి ఉంది కబ్జాలో ఎంత భూమి ఉంది చెప్పాలి

3.సాగు చేసుకుంటున్న భూమి కి మెరుగైన నష్టపరిహారం ఇవ్వాలి

4.కబ్జాలో ఉన్న భూమికి నష్టపరిహారం చెల్లింపు పై ఎలాంటి స్పష్టత లేదు కావున నష్టపరిహారం స్పష్టత ఇవ్వాలి

5.భూ సేకరణ కోసం ాణ సర్వేయర్ తో రీసర్వే నిర్వహించాలి

6.భూ సేకరణ కోసం ప్రత్యేక అధికారిని నియమించాలి

7.నకిలీ లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి



8.సర్వే వివరాలు మొత్తం అనగా రైతులు దిగిన సర్వే నెంబర్ మరియు రైతులు దిగిన ఫోటో తో సహా గ్రామ పంచాయతీ ఆవరణలో పెట్టాలి

స్థలం : మొండిగౌరెల్లి బస్టాండ్ అంబెడ్కర్ జాగ్జీవన్ రామ్ విగ్రహాలు ప్రక్కన

ఇట్లు
తెలంగాణ రాష్ట్ర భూముల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోడుకొండ్ల ప్రవీణ్

# సీఎస్ఐ వార్షిక ప్రతిభా పురస్కారాల్లో దాడి ఇన్‌స్టిట్యూట్‌కు రెండు ప్రతిష్ఠాత్మక అవార్డులు

కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా (సీఎస్ఐ) హైదరాబాద్ చాప్టర్ మరియు నర్సింహా రెడ్డి ఇంజినీరింగ్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన సీఎస్ఐ వార్షిక ప్రతిభా పురస్కారాలు (సీఎస్ఐ వార్షిక ప్రతిభా పురస్కారాలు) దాడి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ రెండు ప్రతిష్ఠాత్మక అవార్డులను అందుకొని మరోసారి తన విశిష్టతను చాటుకుంది. ఈ కార్యక్రమంలో కళాశాలకు "ఉత్తమ వినూత్న పరిశోధన సంస్థ పురస్కారం" మరియు "ఉత్తమ సీఎస్ఐ సహకార యాజమాన్య పురస్కారం" లభించాయి. ఉత్తమ వినూత్న పరిశోధన సంస్థ పురస్కారాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డా. ఆర్. వైకుంఠరావు అందుకోగా, ఉత్తమ సీఎస్ఐ సహకార యాజమాన్య పురస్కారాన్ని కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ అందుకున్నారు. విద్యా రంగంలో నాణ్యమైన బోధన, వినూత్న పరిశోధనలు, పరిశ్రమలతో అనుసంధానం, అధ్యాపకులు మరియు విద్యార్థుల్లో పరిశోధనా దృక్పథాన్ని పెంపొందించడంలో కళాశాల చేస్తున్న విశిష్ట కృషికి గుర్తింపుగా ఉత్తమ వినూత్న పరిశోధన సంస్థ పురస్కారం లభించింది. అదేవిధంగా, విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించడం, సీఎస్ఐ ఆధ్వర్యంలో సాంకేతిక కార్యక్రమాలు, వర్క్‌షాప్‌లు, సెమినార్లు, హ్యాకథాన్‌లు మరియు ఇతర విద్యా కార్యక్రమాలను





విజయవంతంగా నిర్వహించేందుకు యాజమాన్యం అందించిన విశేష సహకారాన్ని గుర్తిస్తూ ఉత్తమ సీఎస్ఐ సహకార యాజమాన్య పురస్కారం ప్రదానం చేయబడింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. ఆర్. వైకుంఠరావు మాట్లాడుతూ, ఈ అవార్డులు కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, సీఎస్ఐ కోఆర్డినేటర్లు, సిబ్బంది మరియు విద్యార్థుల సమిష్టి కృషికి దక్కిన గౌరవమని పేర్కొన్నారు. పరిశోధన, ఆవిష్కరణలు మరియు సాంకేతిక విద్యలో అత్యున్నత ప్రమాణాలను కొనసాగిస్తూ భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయి విజయాలు సాధించేందుకు కృషి చేస్తామని తెలిపారు.
కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ మాట్లాడుతూ, విద్యార్థుల సాంకేతిక, పరిశోధన మరియు నాయకత్వ నైపుణ్యాల అభివృద్ధికి కళాశాల ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని, సీఎస్ఐ వంటి జాతీయ స్థాయి వేదికలతో మరింత సమన్వయంతో విద్యార్థులకు ఉత్తమ అవకాశాలు కల్పిస్తామని పేర్కొన్నారు.
ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం, విభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు మరియు పూర్వ విద్యార్థులు ప్రిన్సిపాల్ డా. ఆర్. వైకుంఠరావు గారు మరియు చైర్మన్ దాడి రత్నాకర్ ని హృదయపూర్వకంగా అభినందించారు. ఈ రెండు ప్రతిష్ఠాత్మక అవార్డులు దాడి ఇన్‌స్టిట్యూట్ విద్యా నాణ్యత, పరిశోధన, ఆవిష్కరణలు మరియు సీఎస్ఐ కార్యకలాపాల పట్ల సంస్థ నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు.

# మహిళల భద్రత మా ధ్యేయం




మండలంలోని ఉగ్గినపాలెం గ్రామంలో పట్టాదారు పాస్‌బుక్కుల పంపిణీ కార్యక్రమం విచ్చేసిన ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ సమక్షంలో అభయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.
ఈ అభయ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఎమ్మార్వో , ఎంపీడీవో మరియు గ్రామ యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న అన్యాయాలు, వేధింపులు మరియు ఇతర నేరాల నివారణపై విస్తృతంగా అవగాహన కల్పించారు. మహిళలు ఏ విధమైన అన్యాయానికి గురైనా వెంటనే 112, 181, 1098, 1930 అత్యవసర హెల్ప్‌లైన్ నంబర్లకు కాల్ చేయాలని, అలాగే సమీప పోలీస్ స్టేషన్‌కు వెళ్లి వెంటనే ఫిర్యాదు చేయాలని సూచించారు. అదేవిధంగా, అభయ కార్యక్రమం యొక్క ఉద్దేశ్యం, మహిళల భద్రతకు ప్రభుత్వం మరియు పోలీసు శాఖ అందిస్తున్న సేవల గురించి మహిళలకు క్షుణ్ణంగా వివరించి అవగాహన కల్పించారు.

# కబ స్థలానికి, ప్రహరీ గోడకు నిధులు...






జీవీఎంసీ 84వ వార్డ్ కొత్తూరు నరసింగరావు పేట గ్రామంలో మసీదుకు కబస్థలానికి మధ్య రక్షణ గోడ , వెయిటింగ్ హాలు కొరకు నిధులు మంజూర చేయమని కూటమి నాయకులు తెలిపారు. ముస్లిం సోదరుల కోరిక మేరకు అనకాపల్లి మాజీ మంత్రివర్యులు శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ కి మరియు అనకాపల్లి మాజీ శాసనసభ్యులు ఆంధ్రప్రదేశ్ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ కి ,అనకాపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ భీమరశెట్టి రాంకీ కి ముస్లిం సోదరులకు నిధులు మంజూరు చేసినందుకు వారికి మరియు స్థానిక మాజీ కార్పొరేటర్ మాదంశెట్టి చింతల్లి నీలా బాబు , 84 వ వార్డు జనసేన పార్టీ ఇంచార్జ్ చేబోలు దుర్గాప్రసాద్ కి కొత్తూరు నర్సింగరావుపేట ముస్లిం సోదరులు అభినందనలు తెలియజేశారు. ఈ నిధులతో మజీద్ లో పనులు మొదలు పెట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

# షిరిడి సాయినాధ ఆలయంలో మాజీ మేయర్ శ్రీనివాసరావు పేరుమీద ప్రత్యేక పూజలు..



ఉమ్మడి విశాఖ జిల్లా మాజీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు విశాఖపట్నం మేయర్ పీలా శ్రీనివాసరావు కు కొన్ని రోజులుగా ఆరోగ్యం బాగోక హైదరాబాద్ హాస్పిటల్ చికిత్స పొందుతున్నారు. శ్రీనివాసరావు ఆరోగ్యం కుదుటపడి తొందరగా కోలుకోవాలని కోరుకుంటూ కసింకోట మండలం చింతలపాలెం గ్రామంలో గల సాయిబాబా గుడిలో సాయిబాబాకు ఆయన పేరు మీద పాలాభిషేకం చేసి అష్టోత్తర సహస్ర నామ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ మజ్జి నిరంజన్ కుమార్ మండల తెలుగుదేశం పార్టీ నాయకులు గొంతిని చిరంజీవి మండల ఐ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు /గంటా యువసేన కన్వీనర్ జెర్రిపోతుల నూకునాయుడు క్లస్టర్ ఇంచార్జ్ ఆనాల తాతీలు నాయుడు గ్రామ పార్టీ ప్రెసిడెంట్ మజ్జి ప్రసాద్ బూత్ ఇన్చార్జ్ కొటారు సంతోష్ కుమార్ తెరపల్లి శ్రీను బొద్దపు గోపి మజ్జి బాల పోతిన అప్పలస్వామినాయుడు వసంత కుమార్ ప్రసాద్ అప్పారావు మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ జగన్నాథ స్వామి వారిని దర్శించుకున్నా....

## ఎస్ డి గ్రూప్ అధినేత కాండ్రేగుల శ్రీరామ్ దంపతులు




రైల్వే స్టేషన్ రోడ్ లో గల శ్రీ జగన్నాథ స్వామి రథయాత్ర లో భాగంగా ఆలయంలో తొమ్మిది రోజులపాటు ఎంతో ఘనంగా ఆలయ అధికారులు నిర్వహిస్తారు. ఆలయ చైర్మన్ దాడి బుజ్జి ఆహ్వానం వరకు ఎస్ డి గ్రూప్ అధినేత కాండ్రేగుల శ్రీరాం దంపతులు స్వామివారిని దర్శించుకున్నారు. దంపతులకు ఆలయ చైర్మన్ దాడి బుజ్జి ఘనంగా స్వాగతం పలికి వారి దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీరామ్ దంపతులకు ఘనంగా సత్కరించి స్వామివారి చిత్రపటాన్ని తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, ఆలయ మెంబర్స్ పాల్గొన్నారు.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in



## అమెరికా చరిత్రలోనే అత్యంత ఖరీదైన క్రీడా ఈవెంట్..

# ఫిఫా ఫైనల్ టిక్కెట్ల ధరల మోత

ఫిఫా వరల్డ్ కప్ 2026 ఫైనల్ మ్యాచ్ అమెరికా క్రీడా చరిత్రలోనే సరికొత్త రికార్డులను సృష్టిస్తోంది. న్యూజెర్సీలోని మెట్‌లైఫ్ స్టేడియంలో ఆదివారం జరగనున్న ఈ మహా సంగ్రామంలో డిఫెండింగ్ ఛాంపియన్ అర్జెంటీనా, స్పెయిన్ జట్లు తలపడనున్నాయి. ఈ మ్యాచ్ టికెట్ ధరలు ప్రస్తుతం ఆకాశాన్నంటుతున్నాయి. రీసేల్ మార్కెట్‌లో సగటు టికెట్ ధర సుమారు 11,327 డాలర్లు (సుమారు రూ. 10,90,625) పలుకుతుండటంతో, అమెరికాలో 'సూపర్ బౌల్' వంటి మెగా ఈవెంట్లను మించి అత్యంత ఖరీదైన క్రీడా వేడుకగా ఇది నిలిచింది.

కనీస టికెట్ ధర కూడా దాదాపు 7,451 డాలర్లు (సుమారు రూ. 7,17,423)గా ఉంది. ఇది అమెరికాలోని సగటు నెలవారీ గృహ ఆదాయం కంటే ఎక్కువగా ఉండటం గమనార్హం. ప్రీమియం సీట్ల ధరలయితే మరింత భారీగా ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న విపరీతమైన డిమాండు



ఈ ధరల పెరుగుదలకు ప్రధాన కారణం. కాగా, సెమీఫైనల్స్‌లో ఇంగ్లండ్‌పై 2-1 తేడాతో అర్జెంటీనా, ఫ్రాన్స్‌ను 2-0తో ఓడించి స్పెయిన్ ఫైనల్‌కు చేరుకున్నాయి.

ఈ ఫైనల్ మ్యాచ్‌పై ప్రపంచవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. లియోనెల్ మెస్సీ సారథ్యంలోని అర్జెంటీనా వరుసగా రెండోసారి ప్రపంచ కప్‌ను కైవసం చేసుకుని, 1962లో బ్రెజిల్ నెలకొల్పిన రికార్డును సమం చేయాలని పట్టుదలగా ఉంది. మరోవైపు, అత్యంత పటిష్ఠమైన డిఫెన్స్‌తో ఫైనల్‌కు చేరిన స్పెయిన్ రెండోసారి టైటిల్ గెలవాలని లక్ష్యంగా పెట్టుకుంది. టోర్నీలో అత్యధిక గోల్స్ సాధించిన అర్జెంటీనా అటాకింగ్‌కు, కేవలం ఒక్క గోల్ మాత్రమే ఇచ్చి దుర్భేద్యంగా ఉన్న స్పెయిన్ డిఫెన్స్‌కు మధ్య జరగనున్న ఈ పోరు అత్యంత ఆసక్తికరంగా మారింది.అమెరికా, కెనడా, మెక్సికో దేశాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ 48 జట్ల మెగా టోర్నమెంట్, అమెరికాలో ఫుట్‌బాల్‌కు పెరుగుతున్న ఆదరణకు నిదర్శనంగా నిలుస్తోంది. తన వరల్డ్ కప్ కెరీర్‌లో బహుశా చివరి మ్యాచ్ ఆడుతున్న మెస్సీని ప్రత్యక్షంగా చూడాలనే అభిమానుల ఆతృత కూడా టికెట్ ధరలు ఈ స్థాయిలో పెరగడానికి ప్రధాన కారణమైంది. ఫలితం ఎలా ఉన్నా, ఈ మ్యాచ్ అమెరికా సాకర్ చరిత్రలో ఒక చెరగని ముద్ర వేయడం ఖాయం.

## ఆర్మీ సాయంతో నీట్ లో ర్యాంకులు సాధించిన 30 మంది



భారత సైన్యం అందించిన తోడ్పాటుతో అసోంలోని 30 మంది నిరుపేద విద్యార్థులు వైద్య విద్యకు బాటలు వేసుకున్నారు. సైన్యం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత రెసిడెన్షియల్ కోచింగ్ ప్రోగ్రామ్ ద్వారా వీరంతా నీట్-యూజీ 2026 పరీక్షలో అర్హత సాధించారు. ఆర్థిక ఇబ్బందులను అధిగమించి ప్రతిభావంతులు సాధించిన ఈ విజయం ఇతరులకు గొప్ప స్ఫూర్తిగా నిలిచింది.

నేషనల్ ఇంటిగ్రిటీ అండ్ ఎడ్యుకేషనల్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (ఎన్ఐఈడీఓ) వంటి భాగస్వామ్య సంస్థల సహకారంతో ఈ కార్యక్రమాన్ని అమలు చేశారు. ఇందులో భాగంగా ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు ఏడాది పాటు ఉచిత శిక్షణతో పాటు వసతి, భోజన సౌకర్యాలను కల్పించారు. ఈశాన్య రాష్ట్రాల్లో విద్యావకాశాలను మెరుగుపరిచేందుకు భారత సైన్యం చేపడుతున్న విశేష కార్యక్రమాల్లో ఇది ఒకటి.ఇటీవల విడుదలైన నీట్-యూజీ 2026 ఫలితాల్లో అసోం నుంచి మొత్తం 18,435 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. గతేడాదితో (19,809) పోలిస్తే ఇది దాదాపు 7 శాతం తక్కువని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఉత్తీర్ణత శాతం తగ్గుముఖం పట్టినప్పటికీ, సైన్యం ఆధ్వర్యంలో నడిచిన ఈ కోచింగ్ సెంటర్‌లో 100 శాతం ఉత్తీర్ణత నమోదు కావడం గమనార్హం.

తీన్‌సుకియా జిల్లాకు చెందిన ఒక రైతు కుమారుడు ఈ శిక్షణ ద్వారా 610 మార్కులు సాధించి, జాతీయ స్థాయిలో 7,320వ ర్యాంకును కైవసం చేసుకోవడం ఈ కార్యక్రమ విజయానికి నిదర్శనం. యువత ఉన్నత ఆశయాలకు భారత సైన్యం, స్వచ్ఛంద సంస్థల సమన్వయం గొప్ప భరోసాను కల్పిస్తాయని ఈ ఫలితాలు నిరూపిస్తున్నాయి.

## స్కైరూట్... ఇద్దరు మిత్రుల కల.. నేడు విక్రమ్-1తో చారిత్రక విజయం!

భారత అంతరిక్ష రంగంలో సరికొత్త చరిత్ర లిఖించబడింది. ఇద్దరు యువ, ఇస్రో మాజీ శాస్త్రవేత్తల కల సాకారమైంది. హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న స్కైరూట్ ఏరోస్పేస్ సంస్థ, తమ తొలి ఆర్బిటల్ రాకెట్ 'విక్రమ్-1'ను విజయవంతంగా ప్రయోగించి యావత్ దేశం గర్వపడేలా చేసింది. శ్రీహరికోట నుంచి జూలై 18న నింగిలోకి దూసుకెళ్లిన ఈ రాకెట్, భారతదేశపు మొట్టమొదటి ప్రైవేట్ ఆర్బిటల్ ప్రయోగంగా నిలిచింది. ఈ చరిత్రాత్మక విజయం వెనుక పవన్ కుమార్ చందన, నాగ భరత్ డాకా అనే ఇద్దరు యువ ఇంజనీర్ల పట్టుదల, మేధస్సు ఉన్నాయి. ఈ విజయంతో, అమెరికా, చైనా తర్వాత సొంతంగా ప్రైవేట్ ఆర్బిటల్ ప్రయోగాన్ని నిర్వహించిన మూడో దేశంగా భారత్ అవతరించింది.

పవన్, భరత్.. స్ఫూర్తిదాయక ప్రస్థానం

సాధారణ విమాన టికెట్ బుక్ చేసుకున్నంత సులభంగా, చౌకగా ఉపగ్రహాలను ప్రయోగించాలనే గొప్ప ఆశయంతో 2018లో పవన్ కుమార్ చందన, నాగ భరత్ డాకా 'స్కైరూట్ ఏరోస్పేస్'ను స్థాపించారు. ఈ సంస్థకు పవన్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (జజుూ)గా, భరత్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ (జుూ)గా నాయకత్వం వహిస్తున్నారు. మొదటి ప్రయత్నంలోనే ఐఐటీ ప్రవేశ పరీక్షలో విజయం సాధించిన పవన్, ఖరగ్‌పూర్ ఐఐటీలో తన ఇంజనీరింగ్ పూర్తిచేశారు.



ఎందరో టెక్నాలజీ రంగంలో అధిక వేతనాలతో ఉద్యోగాలను ఎంచుకుంటుంటే, పవన్ మాత్రం రాకెట్లపై తనకున్న ఆసక్తితో ఇస్రో వైపు అడుగులు వేశారు. క్యాంపస్ నుంచే నేరుగా ఇస్రోకు ఎంపికై, తిరువనంతపురంలోని విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్‌లో ఆరేళ్లపాటు పనిచేశారు. భారతదేశపు అత్యంత బరువైన ప్రయోగ వాహనం +ూాం వీఎ xxx అభివృద్ధిలో కీలక పాత్ర పోషించి, ఇన్నోవేషన్ అవార్డును కూడా గెలుచుకున్నారు.

మరో వ్యవస్థాపకుడు నాగ భరత్ డాకా, మద్రాస్ ఐఐటీలో మైక్రోఎలక్ట్రానిక్స్, వీఎల్ఎస్ఐ డిజైన్‌లో మాస్టర్స్ డిగ్రీ పూర్తిచేశారు. ఇస్రోలో ఫ్లైట్ కంప్యూటర్ ఇంజనీర్‌గా పనిచేసిన అనుభవంతో, భారత ప్రయోగ వాహనాలకు అవసరమైన అనేక ఏవియానిక్స్ మాడ్యూళ్లను రూపొందించారు. ఏవియానిక్స్, సెమీకండక్టర్ టెక్నాలజీలలో ఆయనకున్న నైపుణ్యం స్కైరూట్ రాకెట్ల అభివృద్ధిలో కీలకంగా మారింది.

ఇలా ఇద్దరు మిత్రులు తమ ఇస్రో అనుభవాన్ని రంగరించి, సుమారు 1000 మంది నిపుణులతో కూడిన బృందాన్ని నిర్మించి, ఈ అద్భుత విజయాన్ని అందుకున్నారు.

'విక్రమ్-1' ప్రత్యేకతలు

'మిషన్ ఆగమన్' పేరుతో ప్రయోగించిన 'విక్రమ్-1' రాకెట్ సుమారు 7 అంతస్తుల ఎత్తు ఉంటుంది. ఇది చిన్న ఉపగ్రహాలను కక్ష్యలోకి ప్రవేశపెట్టడానికి ప్రత్యేకంగా రూపొందించబడింది. పూర్తిగా కార్బన్ కాంపోజిట్ నిర్మాణంతో తయారైన ఈ రాకెట్‌లో 3ఐ ప్రింటెడ్ ఇంజన్లు, అత్యాధునిక ఏవియానిక్స్ వ్యవస్థలు ఉన్నాయి. 2022లో 'విక్రమ్-ఎస్' సబ్-ఆర్బిటల్ రాకెట్‌ను విజయవంతంగా ప్రయోగించిన స్కైరూట్, ఇప్పుడు 'విక్రమ్-1'తో పూర్తిస్థాయి వాణిజ్య ప్రయోగాలకు మార్గం సుగమం చేసుకుంది.

"అందరికీ అంతరిక్షాన్ని అందుబాటులోకి తేవడం" (ాజూవఅఅఅస్త్ర ాజూఖుఎవ టశీతీ ాూశ్రీశ్రీ) అనే నినాదంతో పనిచేస్తున్న ఈ సంస్థ, ఇప్పటికే టెమాసెక్ వంటి ప్రముఖ సంస్థల నుంచి 100 మిలియన్ డాలర్లకు పైగా నిధులను సమీకరించి, భారతదేశపు మొట్టమొదటి స్పేస్ యునికార్న్‌గా (వ1.1 బిలియన్ డాలర్ల విలువ) గుర్తింపు పొందింది. ప్రభుత్వ సంస్కరణలు, ఇన్-స్పేస్ వంటి సంస్థల పర్యవేక్షణతో దూసుకుపోతున్న భారత ప్రైవేట్ అంతరిక్ష రంగానికి ఈ విజయం ఒక మైలురాయిగా నిలుస్తుంది.

## హైదరాబాద్ కేబీఆర్ పార్కులో భారీ కొండచిలువ...



హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని కేబీఆర్ పార్క్‌లో శనివారం ఉదయం ఓ భారీ కొండచిలువ ప్రత్యక్షమవ్వడం కలకలం రేపింది. సుమారు 20 అడుగుల పొడవున్న ఈ 'ఇండియన్ రాక్ పైథన్' పార్క్‌లోని వాకింగ్ ట్రాక్‌ను నెమ్మదిగా దాటుతుండగా చూసిన మార్నింగ్ వాకర్లు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. కొందరు ఈ దృశ్యాన్ని తమ ఫోన్లలో చిత్రీకరించగా, ప్రస్తుతం ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.ఈ ఘటనతో వాకర్లు కొద్దిసేపు నిలిచిపోయి, సురక్షిత దూరం నుంచి ఆ కొండచిలువను గమనించారు. అయితే, ఎవరికీ ఎటువంటి హాని తలపెట్టకుండా అది నెమ్మదిగా సమీపంలోని పొదల్లోకి వెళ్లిపోయింది. కాగా, వన్యప్రాణి సంరక్షణ చట్టం-1972లోని షెడ్యూల్-1 ప్రకారం 'ఇండియన్ రాక్ పైథన్' అత్యంత రక్షిత జాతుల జాబితాలో ఉంది.ఇటీవల హైదరాబాద్ నగరంలో పాముల సంచారం గణనీయంగా పెరిగిందని, వాతావరణ మార్పుల కారణంగానే ఇలాంటి పరిస్థితులు తలెత్తుతున్నాయని 'ఫ్రెండ్స్ ఆఫ్ స్నేక్స్' వంటి స్వచ్ఛంద సంస్థలు పేర్కొంటున్నాయి. వన్యప్రాణులు ఎక్కడైనా కనిపిస్తే వాటికి దూరంగా ఉండాలని, వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించాలని అధికారులు ప్రజలకు సూచిస్తున్నారు.

## చూస్తుండగానే నదిలో బాలుడిని లాక్కెళ్లి చంపేసిన మొసలి..

ఉత్తరప్రదేశ్‌లో విషాదం చోటుచేసుకుంది. నది ఒడ్డున చేతులు, ముఖం కడుక్కుంటున్న 12 ఏళ్ల బాలుడిపై ఓ భారీ మొసలి దాడి చేసి, నీటిలోకి లాక్కెళ్లి చంపేసింది. బహ్రైచ్ జిల్లాలో గురువారం సాయంత్రం ఈ హృదయ విదారక ఘటన జరిగింది. ఈ ఘటన స్థానికంగా తీవ్ర భయాందోళనలను సృష్టించింది.

అసలేం జరిగిందంటే..!

సునీల్ సింగ్ (12) అనే బాలుడు తన మామ విజయ్ రాజ్ సింగ్‌తో కలిసి వరి నాట్లు వేసేందుకు పొలానికి వెళ్లాడు. పని ముగించుకుని ఇంటికి తిరిగి వస్తుండగా, సమీపంలోని ఘాఘరా నది ఒడ్డుకు చేతులు, కాళ్లు శుభ్రం చేసుకోవడానికి వెళ్లాడు. ఆ సమయంలో నీటిలో నక్కి ఉన్న ఓ మొసలి అకస్మాత్తుగా సునీల్‌పై దాడి చేసి, నదిలోకి లాక్కెళ్లింది.కళ్లెదుటే మేనల్లుడిని మొసలి లాక్కెళ్లడం చూసిన విజయ్ రాజ్ సింగ్ వెంటనే నదిలోకి దూకి అతడిని కాపాడేందుకు ప్రయత్నించారు. అక్కడున్న గ్రామస్థులు కూడా సహాయం చేయడానికి ముందుకు వచ్చారు. కానీ, ఆ మొసలి బలం ముందు వారి ప్రయత్నాలు విఫలమయ్యాయి. బాలుడిని అది నదిలో మరింత లోపలికి లాక్కెళ్లింది.

ఈ ఘటన గురించి విజయ్ రాజ్ సింగ్ ఆవేదనతో మాట్లాడుతూ.. "నేను వెంటనే నదిలోకి దూకి వాడి చేతిని పట్టుకున్నాను. సుమారు ఏడు నిమిషాల పాటు వాడిని వెనక్కి లాగేందుకు ప్రయత్నించాను. కానీ, ఆ మొసలి చాలా బలంగా ఉంది. వాడిని లోతైన నీళ్లలోకి లాక్కెళ్లిపోయింది. నేను వాడిని కాపాడుకోలేకపోయాను" అని కన్నీటిపర్యంతమయ్యారు.గ్రామస్థులు చాలాసేపు గాలించిన తర్వాత రాత్రి 10 గంటల సమయంలో సునీల్ మృతదేహాన్ని నది నుంచి వెలికితీశారు. అయితే, అప్పటికే మొసలి బాలుడి శరీరాన్ని పాక్షికంగా తినేసిందని అటవీ శాఖ అధికారులు తెలిపారు. "మృతుడి నడుము కింది భాగాన్ని మొసలి తినేసింది" అని ఫారెస్ట్ రేంజర్ సాఖిబ్ అన్సారీ పేర్కొన్నారు.సునీల్ 6వ తరగతి చదువుతున్నాడు. తల్లిదండ్రులిద్దరినీ కోల్పోయిన అతను, తన మామతో



కలిసి జీవిస్తున్నాడు. ఈ బాలుడి మరణంతో ఆ కుటుంబంలో తీరని విషాదం నెలకొంది. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వ సహాయ పథకం కింద రూ.4 లక్షల పరిహారం అందజేస్తామని సబ్-డివిజనల్ మేజిస్ట్రేట్ ప్రకాశ్ సింగ్ ప్రకటించారు.ఇటీవల కాలంలో ఇలాంటి ఘటనలు తరచూ జరుగుతున్నాయి. గత మే నెలలో గుజరాత్‌లోని వడోదర జిల్లాలో కూడా ఇలాంటి ఘటనే జరిగింది. దేవ్ నదిలో నీళ్లు తాగేందుకు వెళ్లిన 22 ఏళ్ల యువకుడిని మొసలి లాక్కెళ్లి చంపేసింది. ఈ వరుస ఘటనలతో నదీ తీర ప్రాంతాల ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు.

## 'భారత్‌ను గర్వపడేలా చేశారు'..

### విక్రమ్-1 సక్సెస్ తర్వాత స్కైరూట్‌కు మోదీ ఫోన్!



భారత తొలి ప్రైవేట్ రాకెట్ విక్రమ్-1 ప్రయోగం విజయవంతమైన వెంటనే ప్రధాని నరేంద్ర మోదీ స్కైరూట్ బృందానికి ఫోన్ చేసి అభినందించారు. సతీశ్ ధావన్ అంతరిక్ష కేంద్రంలో సంబరాలు జరుగుతున్న సమయంలో వచ్చిన ఈ కాల్‌లో యువ శాస్త్రవేత్తల కృషిని ప్రధాని ప్రశంసించారు.స్కైరూట్ సీఈఓ, సహ వ్యవస్థాపకుడు పవన్ కుమార్‌తో మాట్లాడిన మోదీ.. "మీరు భారత్‌ను గర్వపడేలా చేశారు. భారత ఆశయాలను అంతరిక్షంలో నిలబెట్టారు. యువత కలలకు బలమైన పునాది వేశారు" అని అన్నారు. భారత యువతపై తనకున్న నమ్మకాన్ని ఈ బృందం నిజం చేసిందని కొనియాడారు.దీనికి పవన్ స్పందిస్తూ.. తమ బృందం సగటు వయసు కేవలం 28 ఏళ్లు మాత్రమేనని చెప్పారు. దీనిపై మోదీ మాట్లాడుతూ.. భారత యువతను నమ్మితే అద్భుతాలు చేయగలరని ఈ విజయం మరోసారి నిరూపించిందన్నారు. ఈ చారిత్రక క్షణంలో తాను కూడా భాగం కావాలనే ఉద్దేశంతోనే ఫోన్ చేసినట్లు చెప్పారు.'ఆగమన్' పేరుతో చేపట్టిన ఈ మిషన్ స్కైరూట్ ప్రయాణానికి ఆరంభం మాత్రమేనని, ముందు ఇంకా ఎన్నో విజయాలు సాధించాలని మోదీ ఆకాంక్షించారు. ఈ తొమ్మిది నిమిషాల సంభాషణలో భారత అంతరిక్ష రంగాన్ని కొత్త స్థాయికి తీసుకెళ్లినందుకు బృందాన్ని అభినందించారు.

ప్రయోగానికి ముందు ప్రధాని చేతిరాతలో పంపిన 'వందేమాతరం' సందేశాన్ని విక్రమ్-1తో పాటు అంతరిక్షంలోకి తీసుకెళ్లినట్లు పవన్ తెలిపారు. దీనిపై స్పందించిన మోదీ.. జాతీయ గీతానికి 150 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా, యువతకు ఎప్పటికీ స్ఫూర్తిగా నిలిచే సందేశం కావడంతోనే ఆ పదాలను రాశానన్నారు. చివరగా "ముందుకు సాగండి... మరింత ఎత్తుకు ఎగరండి... నేను మీ వెంటే ఉంటాను" అంటూ స్కైరూట్ బృందానికి శుభాకాంక్షలు తెలిపారు.

## మాజీ ప్రధాని దేవెగౌడ భార్య చెన్నమ్మ కన్నుమూత

మాజీ ప్రధాని హెచ్.డి. దేవెగౌడ కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. ఆయన భార్య చెన్నమ్మ (80) శనివారం కన్నుమూశారు. బెంగళూరులోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ, తీవ్ర గుండెపోటుతో ఆమె తుదిశ్వాస విడిచారు.శ్వాసకోశ సంబంధిత సమస్యల కారణంగా చెన్నమ్మ బుధవారం రాత్రి బెంగళూరులోని మణిపాల్ ఆసుపత్రిలో చేరారు. ఆమె ఆరోగ్యం క్రమంగా మెరుగుపడుతున్నట్లు కనిపించినప్పటికీ, శనివారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో మరణించినట్లు ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి. ఆ సమయంలో ఆమె భర్త దేవెగౌడ, కుమారుడు, కేంద్ర మంత్రి హెచ్.డి. కుమారస్వామితో పాటు ఇతర కుటుంబ సభ్యులు ఆసుపత్రిలోనే ఉన్నారు.1954లో దేవెగౌడతో చెన్నమ్మ వివాహం జరిగింది. వీరికి నలుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. వారిలో కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి, ప్రస్తుత కేంద్ర మంత్రి హెచ్.డి. కుమారస్వామి, ఎమ్మెల్యే హెచ్.డి. రేవణ్ణ సుపరిచితులు.తన భర్త ఎమ్మెల్యే స్థాయి నుంచి దేశ ప్రధాని పీఠం అధిరోహించినా, చెన్నమ్మ మాత్రం ఎప్పుడూ రాజకీయాలకు, ప్రచారానికి దూరంగా ఉంటూ నిరాడంబర జీవితాన్నే గడిపారు. హసన్ జిల్లాకు చెందిన ఒక సాధారణ రైతు కుటుంబం నుంచి వచ్చిన ఆమె, తన పూర్తి సమయాన్ని కుటుంబ బాధ్యతలకే అంకితం చేశారు. తన రాజకీయ



ప్రస్థానంలో ఆమె అందించిన అండదండలు, త్యాగాల గురించి దేవెగౌడ పలు సందర్భాల్లో గుర్తుచేసుకున్నారు.2001లో హసన్‌లోని తమ స్వగ్రామంలో కుటుంబ కలహాల నేపథ్యంలో జరిగిన యాసిడ్ దాడి నుంచి ఆమె తృటిలో ప్రాణాలతో బయటపడ్డారు. చెన్నమ్మ మృతి పట్ల పలువురు రాజకీయ ప్రముఖులు తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తున్నారు.

# చిరంజీవికి పెళ్లికార్డు అందించిన బండ్ల గణేశ్...



ప్రముఖ సినీ నిర్మాత బండ్ల గణేశ్ తన కుమార్తె జనని వివాహ వేడుకకు మెగాస్టార్ చిరంజీవి దంపతులను సాదరంగా ఆహ్వానించారు. శనివారం చిరంజీవి నివాసానికి తన కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లిన బండ్ల గణేశ్, ఆగస్టు 16న జరగనున్న వివాహ వేడుకకు హాజరు కావాలని కోరుతూ చిరంజీవి, సురేఖ దంపతులకు వివాహ పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా బండ్ల గణేశ్ సామాజిక మాధ్యమాల వేదికగా హర్షం వ్యక్తం చేస్తూ ఒక పోస్ట్ చేశారు. "నేను చిత్ర పరిశ్రమలోకి రావడానికి స్ఫూర్తినిచ్చిన అన్నయ్య చిరంజీవి గారి ఆశీస్సులు లభించడం ఎంతో ఆనందంగా ఉంది" అని పేర్కొన్నారు. చిరంజీవితో దిగిన ఫొటోలను పంచుకుంటూ చజీఖుఅఖుఅఖూబతీఖ్ఖుఖఖుఖుఎ అనే హ్యాష్‌ట్యాగ్‌ను జతచేశారు. ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. బండ్ల గణేశ్ కుమార్తె జనని వివాహం, పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన సూర్యతేజ చిలుకూరితో జరగనుంది. ఆగస్టు 16న ఉదయం 11:58 గంటలకు హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని జేఆర్సీ కన్వెన్షన్ హాల్‌లో ఈ పరిణయ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. ఇప్పటికే మే నెలలో జరిగిన నిశ్చితార్థం, పసుపు కుంకుమ కార్యక్రమాలకు చిరంజీవి, చంద్రబాబు సహా పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

# రష్మిక మందన్న సక్సెస్‌కు అదే కారణం..
## బృందా మాస్టర్ ప్రశంసలు



స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న అంకితభావమే ఆమె విజయానికి ప్రధాన కారణమని ప్రముఖ కొరియోగ్రాఫర్ బృందా మాస్టర్ ప్రశంసించారు. ప్రస్తుతం దర్శకుడు రవీంద్ర పుల్లే తెరకెక్కిస్తున్న 'మైసా' చిత్రంలోని ఓ పాటకు కొరియోగ్రఫీ చేస్తున్న ఆమె.. రష్మిక పనితీరుపై సోషల్ మీడియాలో ప్రత్యేక పోస్టు చేశారు. "రిహార్సల్స్ నుంచి షూటింగ్ వరకు నువ్వు పడిన కష్టం, ప్రిపరేషన్ అద్భుతం. ఎన్నో ఏళ్లుగా ఇండస్ట్రీలో ఉన్నా. ఇంత క్రమశిక్షణ, అంకితభావం, కష్టపడే తత్వం ఉన్న హీరోయిన్‌ను చాలా అరుదుగా చూశాను. నేను చెప్పిన ప్రతి కరెక్షన్‌ను చిరునవ్వుతో స్వీకరించి వెంటనే అమలు చేశావు. నొప్పిలో ఉన్నా నీ ఫోకస్ ఏమాత్రం తగ్గదు. ఈ సినిమా కోసం నువ్వు చేసిన శ్రమ ప్రేక్షకులకు తెరపై స్పష్టంగా కనిపిస్తుంది" అంటూ బృందా మాస్టర్ రాసుకొచ్చారు. 'మైసా' చిత్రంలో రష్మిక ఓ గోండ్ గిరిజన యువతి పాత్రలో కనిపించనుంది. భావోద్వేగాలతో పాటు శారీరకంగా కూడా సవాల్ విసిరే ఈ పాత్రపై ఇప్పటికే ఆసక్తి పెరిగింది. ఈ సినిమాలో ఈశ్వరి రావు, గురు సోమసుందరం, రావు రమేష్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. సంగీతం జేక్స్ బిజోయ్ అందిస్తుండగా, అంతర్జాతీయ స్టంట్ కొరియోగ్రాఫర్ ఆండీ లాంగ్ యాక్షన్ సన్నివేశాలను పర్యవేక్షిస్తున్నారు.

# నన్ను చూసి భయపడుతున్నారు..
## జంతర్ మంతర్ నిరసనలపై స్వర భాస్కర్ సంచలన వ్యాఖ్యలు!



'నీట్' పరీక్షల పేపర్ లీక్ అవకతవకలపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలనే డిమాండ్‌తో జంతర్ మంతర్ వద్ద గత 20 రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్న సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్‌కు బాలీవుడ్ నటి స్వర భాస్కర్ తన మద్దతు ప్రకటించారు. దీక్షా శిబిరాన్ని సందర్శించిన అనంతరం ఆమె 'ది లల్లన్‌టాప్' ఛానల్‌తో మాట్లాడుతూ.. హిందీ చిత్ర పరిశ్రమ (బాలీవుడ్) ఈ నిరసనలకు ఎందుకు దూరంగా ఉంటోందో వివరిస్తూ సంచలన వ్యాఖ్యలు చేశారు.

**నన్ను చూసి భయపడుతున్నారు!**

2011లో అన్నా హజారే అవినీతి నిరోధక ఉద్యమానికి బాలీవుడ్ నటులు బాహాటంగా మద్దతు ఇచ్చారు, కానీ ఇప్పుడు ఎందుకు రావడం లేదనే ప్రశ్నకు స్వర భాస్కర్ ఘాటుగా సమాధానమిచ్చారు. "నా పరిస్థితి చూసి వారు రావడం లేదు. రాజకీయాలపై నోరు విప్పితే స్వర భాస్కర్‌కు పట్టిన గతే తమకూ పడుతుందని, పరిశ్రమలో ఇబ్బందులు ఎదురవుతాయని వారికి తెలుసు. అందుకే చాలా మంది సెలబ్రిటీలు భయపడుతున్నారు" అని ఆమె పేర్కొన్నారు.

**అప్పటికి, ఇప్పటికి చాలా తేడా ఉంది**

ప్రస్తుత రాజకీయ పరిస్థితులను 2011 నాటి పరిస్థితులతో పోలుస్తూ ఆమె తీవ్ర విమర్శలు గుప్పించారు. "2011 నాటి ప్రభుత్వం వేరు. అప్పట్లోనూ తప్పులు, అవినీతి జరిగి ఉండవచ్చు.. కానీ ఈ ప్రభుత్వం వెళ్తున్నంత దూరం వారు వెళ్ళలేదు. అప్పట్లో కారణం లేకుండా యాక్టివిస్టులను, విద్యార్థులను బెయిల్ ఇవ్వకుండా ఏళ్ల తరబడి జైళ్లలో ఉంచలేదు. 84 ఏళ్ల ఫాదర్ స్టాన్ స్వామి జైలులోనే మరణించేలా చేసిన ప్రభుత్వం ఇది. ఈ ప్రభుత్వం తన అహంకారం, బరితెగింపుతో దిగజారిపోయింది" అని ఆరోపించారు.

**నా కూతురి భవిష్యత్తు కోసమే వచ్చా**

సెలబ్రిటీల మద్దతు ఉంటేనే ఒక సమస్య పెద్దది కాదని, సమస్యలో న్యాయం ఉంటే ప్రజలే పోరాడతారని ఆమె అన్నారు. తాను ఇక్కడికి ఒక సెలబ్రిటీగా కాకుండా, ఒక పౌరురాలిగా, ఒక తల్లిగా వచ్చానని స్పష్టం చేశారు. "ఈ నిరసన నా కూతురి భవిష్యత్తుకు కూడా సంబంధించింది. పరిస్థితులు బాగోలేక దేశం విడిచి దుబాయ్ గోల్డెన్ వీసా తీసుకుని వెళ్ళిపోవడం నాకు ఇష్టం లేదు. నా కూతురు ఇదే దేశంలో పెరగాలి, చదువుకోవాలి, నాకు లభించిన అవకాశాలన్నీ ఆమెకూ దక్కాలి" అని ఆవేదన వ్యక్తం చేశారు. కాగా, వాంగ్‌చుక్ డిమాండ్లకు ఇప్పటికే నసీరుద్దీన్ షా, షబానా అజ్మీ, రత్నా పాఠక్ షా, జీనత్ అమన్, సోనాక్షి సిన్హా వంటి పలువురు ప్రముఖులు మద్దతు పలికారు.

# టాప్ ప్రొడక్షన్ హౌస్ చేతికి సుహాస్ 'మండాడి'
## తెలుగు థియాట్రికల్ రైట్స్




కంటెంట్‌ను నమ్మి సినిమాలు చేస్తూ మంచి పేరు తెచ్చుకుంటున్న యాక్టర్లలో ఒకడు సుహాస్. ఇప్పటిదాకా తెలుగులో అలరించిన ఈ యువ నటుడు ఇక తమిళంలో కూడా సందడి చేయబోతున్నాడని తెలిసిందే. సుహాస్ వన్ ఆఫ్ ది లీడ్ రోల్‌లో నటిస్తోన్న తమిళ చిత్రం మండాడి (మీఖఅఝఖుఎఅ). కోలీవుడ్ నటుడు సూరి మరో లీడ్ రోల్‌లో నటిస్తున్నాడు. సెల్ఫీ ఫేం మతిమారన్ పుగళేంది డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీ సెప్టెంబర్ 4న తెలుగు, తమిళ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సినిమాకు సంబంధించిన ఆసక్తికర అప్‌డేట్‌ను ప్రేక్షకులకు అందించారు మేకర్స్. తెలుగు రాష్ట్రాల్లో మండాడి థియాట్రికల్ రైట్స్‌ను పాపులర్ టాలీవుడ్ డిస్ట్రిబ్యూషన్ సంస్థ మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ దక్కించుకుంది. దీంతో మండాడి సినిమాపై అంచనాలు మరింత పెరిగిపోతున్నాయి. తీర ప్రాంతం, మత్స్యకారుల నేపథ్యంలో స్పోర్ట్స్ డ్రామాగా వస్తోన్న ఈ చిత్రంలో సుహాస్ సాట్టపులి రోల్‌లో కనిపించబోతున్నాడు. ఈ మూవీలో మహిమా నంబియార్ కీలక పాత్రలో నటిస్తుండగా.. సత్యరాజ్, రవీంద్ర విజయ్, అచ్యుత్ కుమార్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి జీవీ ప్రకాశ్ కుమార్ మ్యూజిక్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తుండగా.. ఆర్ఎస్ ఇన్ఫోటైన్‌మెంట్ తెరకెక్కిస్తోంది.

# పొలిమేర 3లో యాక్షన్ కింగ్ అర్జున్..
## ఇంతకీ రోల్ ఏంటో మరి.. ?




టాలీవుడ్‌లో సూపర్ క్రేజ్ సంపాదించిన పాపులర్ థ్రిల్లర్ ఫ్రాంచైజీల్లో టాప్‌లో ఉంటుంది మా ఊరి పొలిమేర. సత్యం రాజేశ్ (ఞఖ్ఝఎ ఝయవంష్ట్ర), కామాక్షి భాస్కర్ల, బాలాదిత్య లీడ్ రోల్స్‌లో నటించిన ఫస్ట్ పార్ట్ కోవిడ్ టైంలో డిస్నీ ఫ్లస్ హాట్ స్టార్‌లో ఎంట్రీ ఇచ్చి సూపర్ హిట్ టాక్ తెచ్చుకుంది. ఆ తర్వాత సీక్వెల్ మా ఊరి పొలిమేర 2 (మీఖ రాశీతీఅ రాశీశ్రీఅఎవతీఖ 2) థియేటర్లలో విడుదలైన బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచింది. డాక్టర్ అనిల్ విశ్వనాథ్ దర్శకత్వం వహించిన ఈ ఫ్రాంచైజీలో మూడో పార్టు పొలిమేర 3 (రాశీశ్రీఅఎవతీఖ 3) కూడా అధికారికంగా ప్రకటించారని తెలిసిందే. పొలిమేర 3కు సంబంధించిన ఆసక్తికర వార్త మూవీ లవర్స్‌లో క్యూరియాసిటీ పెంచుతోంది. ఇందులో తెలుగులో సూపర్ ఫ్యాన్ బేస్ ఉన్న యాక్షన్ కింగ్ అర్జున్ కీలక పాత్రలో కనిపించబోతున్నాడన్న వార్త ఒకటి నెట్టింట హల్ చల్ చేస్తోంది. ఒకవేళ ఇదే నిజమైతే అర్జున్‌ను డైరెక్టర్ అనిల్ విశ్వనాథ్ ఎలాంటి పాత్రలో చూపించబోతున్నాడన్నది సస్పెన్స్ క్రియేట్ చేస్తూ సినిమాపై అంచనాలను అమాంతం పెంచేస్తోంది. ఇప్పటికే పొలిమేర 3అనౌన్స్‌మెంట్ పోస్టర్ ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచేస్తున్నారు మేకర్స్. పొలిమేర 2ను పంపిణీ చేసిన వంశీ నందిపాటి భోగేంద్ర గుప్తాతో కలిసి పొలిమేర 3 నిర్మిస్తున్నారు. భోగేంద్ర గుప్తా ఫస్ట్ పార్టుకు నిర్మాతగా వ్యవహరించగా.. పొలిమేర 3కి భోగేంద్ర గుప్తా సహ నిర్మాతగా వ్యహరిస్తున్నారు. ఈ చిత్రంలో గెటప్ శీను, రాకేందు మౌళి, సాహిత్య దాసరి, రవివర్మ ఇతర కీలక పాత్రల్లో నటించారు. ఇప్పటికే ఫస్ట్ పార్టు, సెకండ్ పార్టు టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలిచాయి. మరి ఇదే జోనర్‌లో కొనసాగింపుగా వస్తోన్న త్రీక్వెల్ ఎలాంటి రికార్డులు క్రియేట్ చేస్తుందనేది చూడాలి.

# 72వ జాతీయ చలన చిత్ర పురస్కారాలు..
## ఉత్తమ తెలుగు చిత్రంగా కమిటీ కుర్రోళ్లు

72ష్ట్ర చీఫ్అశీఖుశ్రీ ఖీఅశ్రీఎ ాాఝుతీంం । కేంద్రం 72వ జాతీయ చలన చిత్ర పురస్కారాలను ప్రకటించింది. 2024 సంవత్సరానికిగాను కేంద్రం ఈ పురస్కారాలను ప్రకటించింది. ఉత్తమ తెలుగు సినిమాగా 'కమిటీ కుర్రోళ్లు' నిలిచింది. ఉత్తమ తమిళ సినిమాగా 'రాయన్' నిలువగా.. ఉత్తమ మలయాళ చిత్రం- ఫెమినిస్ట్ ఫాతిమా, ఉత్తమ హిందీ చిత్రం శ్రీకాంత్. ఉత్తమ కన్నడ చిత్రం మిథ్య అవార్డులు గెలుచుకున్నాయి. తెలుగు సినిమాలకు 9 జాతీయ అవార్డులు దక్కాయి. సినిమాలు గెలుచుకున్న అవార్డులు..



ఉత్తమ తెలుగు చిత్రం-'కమిటీ కుర్రోళ్లు'
బెస్ట్ మేకప్ ఆర్టిస్ట్-పీ. రవికుమార్ (కమిటీ కుర్రోళ్లు)
ఉత్తమ సంగీత దర్శకుడు- జీవీ ప్రకాశ్ కుమార్ (అమరన్-తమిళ చిత్రం ) ,
ఉత్తమ కాస్ట్యూమ్ డిజైనర్స్- దీపాలి నూర్, శీతల్ శర్మ (పుష్ప 2),
ఉత్తమ స్క్రీన్ ప్లే రైటర్- సుకుమార్ (పుష్ప 2),
ఉత్తమ ప్రొడక్షన్ డిజైనర్-జతిన్ జానీ చౌద (కల్కి),
ఉత్తమ ప్రజాదరణ పొందిన చిత్రం- (కల్కి)
ఉత్తమ స్క్రీన్ ప్లే, డైలాగ్ రైటర్ వెంకీ అట్లూరి (లక్కీ భాస్కర్),
బెస్ట్ చైల్డ్ ఆర్టిస్ట్- పోతుల అరుణ్ దేవ్ (35 మార్కులు చిన్న కథ కాదు)
ఉత్తమ బాలల చిత్రం- (35 చిన్న కథ కాదు)







